Regd. No. H. 634 Andhra Janatha Hyderabad 4 పేజీలు 7 నయాపైసలు

ఏ సందర్భంలో నైనా
బహుమతిగా ఇవ్వదగినది-ఒక మంచి పెన్ను
పెన్ కార్నర్
న్యూ లాజ్ మహల్ హోటల్ ఎదుట,
సుల్తాన్ బజార్, హైదరాబాద్.
బంగారు పాళీలను తిరిగి పాయింటును చేయడం మా ప్రత్యేకత
ఎగ్జిబిషన్‌లో ప్రకాశం గేటుకు ఎదురుగానున్న
మా స్టాలును సందర్శించండి
అన్ని విధములైన పెన్ రిపేర్లు చేయబడును

ఆంధ్రజనత

సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం

తప్పులు లేని చెక్కని అచ్చుతో
కళ కళ లాడే రంగుల బొమ్మలతో
బమ్మెర పోతనామాత్య ప్రణీతమైన
శ్రీమదాంధ్ర భాగవతము
శ్రీ రాజపల్లి అనంతకృష్ణశర్మ సంస్కృతము
ఒకే సంపుటము 12-00 రెండు సంపుటములు 15-00
రాయలు అండ్ కో: కడప, మద్రాసు.

సంపుటి 4 హైదరాబాద్, శుక్రవారం 6-2-1959 సంచిక 213

భూకమతాల గరిష్ఠ పరిమితి నిర్ణయానికి తిరుగు లేదు

ఎవరు ఎంత వ్యతిరేకించినా అనుకున్న గడువులో సంస్కరణ జరిగి తీరుతుందని శ్రీ అల్లూరి ఉద్ఘాటన

"వారికే మంచిది కాదు"
తిరుగుబాటు వర్గం నిర్ణయంపై అల్లూరి ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 5
కాంగ్రెస్ పార్టీ నుండి విడిపోయి కొత్త పార్టీ స్థాపించుకోవాలని తిరుగుబాటు వర్గం వారు తీసుకున్న నిర్ణయం "వారి స్వప్రయోజనాల దృష్ట్యా చూచినా అంత తెలివైన పనేమీ కాద"ని అఖిల భారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు నేడిక్కడ అన్నారు.

కాంగ్రెస్ అధ్యక్ష పదవికి శ్రీమతి ఇందిరాగాంధీ ఎన్నుకోబడటం, అందులో ఎన్నిక ఏకగ్రీవంగా జరగటం చాలా మంచిదని శ్రీ అల్లూరి అన్నారు.

ఎన్నికల వరకు వేచి ఉండటం అనవసరం
రంగా ప్రభృతులకు జవాబు

హైదరాబాద్, ఫిబ్రవరి 5
కమతాలకు గరిష్ఠ పరిమితిని నిర్ణయించాలని కోరుతూ నాగపూర్ కాంగ్రెస్ మహాసభ ఆమోదించిన వ్యవసాయ సంస్కరణల తీర్మానాన్ని పార్టీలోనివారు, ఇతరులు ఎంత వ్యతిరేకించినప్పటికీ నిర్ణీత గడువు-1959 సంవత్సరాంతంలోగా దానిని అమలు పరచటం జరుగుతుందని అఖిల భారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నేడిక్కడ అన్నారు.

పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తున్న శ్రీ అల్లూరి కమతాలకు గరిష్ఠ పరిమితిని నిర్ణయించాలన్న ప్రతిపాదనను, సహకార వ్యవసాయం ప్రారంభించాలన్న ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న వ్యక్తులు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారని అంగీకరించారు.

ప్రస్తుత సమయంలో మన దేశపు అతి ముఖ్యావసరమైన ఆహారోత్పత్తి వృద్ధిపరచటానికి కమతాలకు గరిష్ఠ పరిమితిని నిర్ణయించటం సహకార వ్యవసాయాన్ని అవలంబించటం ఏకైక మార్గమని శ్రీ అల్లూరి అన్నారు.

వ్యవసాయ సంస్కరణలకు సంబంధించి కాంగ్రెస్ తీర్మానాలను అమలు పరచే ముందు శ్రీ రంగాగారు చెప్పినట్టు వాటిపై మళ్లీ ప్రజాభిప్రాయం సేకరించవలసిన అవసరం ఏమీలేదని శ్రీ అల్లూరి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినట్టయితే భూసంస్కరణలు అమలుపరచటంజరుగుతుంది. ఎన్నికల ప్రణాళికలో స్పష్టం చేయబడి ఉన్నదని ఆయన అన్నారు. ఇదొక కొత్త విధానం కాదు. 1946 ఎన్నికలకు పూర్వమే భూ సంస్కరణలు అమలు పరచటమే కాంగ్రెస్ విధానమని ప్రకటించటం జరిగిందని ఆయన అన్నారు.

ఈ విషయంలో కేంద్రంలోను, రాష్ట్రాలలోను పరిపాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతకు ముందే చర్యలు తీసుకొని ఉండవలసిందని శ్రీ అల్లూరి అభిప్రాయ పడినారు.

ప్రజాస్వామ్య పద్ధతిలో పరిపాలనా వికేంద్రీకరణ జరగాలన్న ప్రాథమిక సూత్రానికి కాంగ్రెస్ వ్యవసాయ తీర్మానం భంగకరంగా ఉన్నవన్న రంగాగారి వాదంలో కాని, రష్యా, చైనాలలో వలె సహకార వ్యవసాయం మన దేశంలో కూడా సమిష్టి వ్యవసాయానికి దారి తీస్తుందని ఆయన వెలిబుచ్చిన ఆందోళనతో కాని తా ము ఏకీభవించ జాలమని శ్రీ అల్లూరి అన్నారు. సహకార వ్యవసాయం అమలు పరచటం జరిగితే వ్యవసాయదారుడు బ్యురోక్రాటిక్ ప్రభుత్వ యంత్రాంగం సేవకుడుగా మారి పోతాడని అనటం ఆ తీర్మానానికి వెడగ్గాం కల్పించడమే కాగలదని ఆయన అన్నారు.

రష్యాలో అమలులో ఉన్న సమిష్టి వ్యవసాయానికి కాంగ్రెస్ తీర్మాణం ప్రతిపాదిస్తున్న సహకార వ్యవసాయానికి అసలు మూలంలోనే భేదమున్నదని శ్రీ అల్లూరి అన్నారు. సమిష్టి వ్యవసాయం బలవంతంగా జరిపించితే సహకార వ్యవసాయం ప్రజాస్వామ్య పద్ధతులలో జరుగుతుంది. కాంగ్రెస్ తీర్మానాలను విమర్శించే వారికి ఈ భేదం అర్థం కాలేదనాలి అని ఆయనఅన్నారు.

మున్షీగారి వైఖరి ఖండన

కాంగ్రెస్ వ్యవసాయ తీర్మానాన్ని అమలు పరచటం నిరంకుశత్వం కాగలదని శ్రీ కె. ఎమ్. మున్షీగారు వెలిబుచ్చిన అభిప్రాయాన్ని శ్రీ అల్లూరి ఖండించారు.

కమతాలకు గరిష్ఠ పరిమితి నిర్ణయించిన తర్వాత అభించే మిగులు భూమిని మాత్రమే సహకార వ్యవసాయం నిమిత్తం వినియోగ పరచటం ఓటింగ్ ద్వారా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకోబడిన గ్రామ పంచాయితీలకు అర్పించటం జరుగుతుందని తీర్మానంలో స్పష్టంగా పేర్కొన బడిందని శ్రీ అల్లూరి వివరించారు. ఈ భూమి గ్రామాలలో భూమి లేని కర్షకులు, చేతివృత్తుల వారు ఇత్యాదులతో కూడుకొని ఏర్పడిన సహకార సంఘాలకు ఉమ్మడి వ్యవసాయం నిమిత్తం ఇవ్వబడుతుందని ఆయనఅన్నారు.

(మిగతా 4 వ పేజీలో)

సోవియట్ రష్యాలో బ్రిటిషుప్రధాని పర్యటన
ముహూర్తం నిర్ణయం

లండన్, ఫిబ్రవరి 5
బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్ రష్యాలో ఏడురోజులపాటు పర్యటించటానికి గాను ఫిబ్రవరి 21వ తేదీన మాస్కో వెడుతున్నారు. దీనికి సంబంధించి అధికారికంగా వెల్లడించ బడిన ప్రకటనలో విదేశాంగ కార్యదర్శి సెల్విన్ లాయిడ్ కూడా ఆయనవెంట వెడతారని పేర్కొన బడినది.

హైదరాబాద్ కరెన్సీ మారకం సౌకర్యాలు
జూన్ నెలాఖరితో రద్దు

హైదరాబాద్, ఫిబ్రవరి 5
హైదరాబాద్ కరెన్సీని ఇండియన్ కరెన్సీలోకి మార్చుకోవటానికి సంబంధించిన సదుపాయాలు ఈ యేడాది జూన్ 30వ తేదీతో ముగించబడతాయని నేడు ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించ బడినది.

కరెన్సీ మారకానికి సంబంధించి భారత ప్రభుత్వం కల్పించిన సదుపాయాలు 1956 డిసెంబర్ 31వ తేదీతోనే ముగిశాయి. కాని ఆ తర్వాత పరిశీలించి గ్రామీణ ప్రజల నుంచి మారకం సదుపాయాలకు వ్యవధి కల్పించ బడిన విషయం తెలియదనీ, కరెన్సీ మారకానికి మరికొంత అవకాశం ఇవ్వాలనీ ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి, అటు కేంద్ర ప్రభుత్వానికి అనేక దరఖాస్తులు పంపబడ్డాయని భారత ప్రభుత్వం దీనిని పురస్కరించుకొని మారకం సదుపాయాలను ఈ యేడాది జూన్ 30వ తేదీ వరకు పొడిగించ టానికి నిర్ణయించినది. ఇండియా రిజర్వు బ్యాంక్ ఆమోదంతో హైదరాబాద్ స్టేట్ బ్యాంక్ ద్వారా మారకం సౌకర్యాలు నిర్వహించ బడతాయి. మారకం రేటు: ఇండియన్ కరెన్సీ 100 రూపాయలు-హైదరాబాద్ కరెన్సీ 116-10-8 లతో సమానం.

తెలంగాణాలో భూ కమతాల పరిమితి పెంచరాదని శ్రీ అల్లూరి వ్యక్తిగతాభిప్రాయం

హైదరాబాద్, ఫిబ్రవరి 5
భూ కమతాలకు గరిష్ఠ పరిమితిని నిర్ణయించటానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టిన బిల్లుకు ప్రతిపాదనలను తెలంగాణా ప్రాంతానికి కూడా వర్తింపజేసే విషయంపై కాంగ్రెస్ కార్యదర్శి శ్రీఅల్లూరి సత్యనారాయణ రాజుగారు అధికారికంగా వ్యాఖ్యానించటానికి నిరాకరించారు. తెలంగాణాలో భూకమతాల పరిమితి (3,600 రూపాయలు ఆదాయం వచ్చే భూమి) ఇంతకు ముందు నుంచే అమలులో ఉన్నది. రాష్ట్రప్రభుత్వం బిల్లులో సేవింగ్ 5,400 రూపాయలమేరకు నిర్ణయించబడినది.

"వ్యక్తిగతంగా చెప్పాలంటే తెలంగాణాలోని ప్రస్తుత పరిమితిని పెంచరాదని నా అభిప్రాయం" అని విలేకరులతో ఆయన అన్నారు.

—ఎ. ఎస్. ఎస్.

ఎరల్ హోమ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5
బ్రిటిష్ కామన్వెల్త్ వ్యవహారాల కార్యదర్శి ఎరల్ హోమ్ ఈ రోజున రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, హోమ్ మంత్రి పండిట్ పంత్, ఆర్థిక మంత్రి మొరార్జీ దేశాయ్ గార్లను కలుసుకొని వారితో చర్చలు జరిపారు.

తమిళనాడ్ ఎన్.జి.ఓ. సంఘానికి రిజిస్ట్రేషన్ నిరాకరణ
హైకోర్టులో పిటిషన్ త్రోసివేత

మద్రాస్, ఫిబ్రవరి 5
తమిళనాడ్ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘాన్ని రిజిస్టర్ చేయటానికి నిరాకరిస్తూ గెజిటెడ్ యూనియన్‌ల రిజిస్ట్రార్ చేసిన నిర్ణయాన్ని మద్రాస్ హైకోర్టు నేడు ఆమోదించినది.

మంత్రివర్గ శాఖలలో పనిచేసే ఉద్యోగులుగాని, రాష్ట్రప్రభుత్వ డిపార్ట్‌మెంట్స్‌లో పనిచేసే ఉద్యోగులు గాని ఒక వ్యాపార సంస్థలో లేకఒక పరిశ్రమలో పనిచేసే కార్మికుల క్రింద లెక్కకు రారన్న కారణంపై రిజిస్ట్రేషన్ కోసం యూనియన్ పెట్టు కొన్న దరఖాస్తును రిజిస్ట్రార్ త్రోసివేశారు.

రిజిస్ట్రార్ నిర్ణయానికి వ్యతిరేకంగా నాన్ గెజిటెడ్ ఉద్యోగుల యూనియన్ అప్పుడు హైకోర్టులో పిటిషన్ పెట్టగా నేడు అది కొట్టివేయ బడినది.

కార్వార్, ఫిబ్రవరి 5
సరిహద్దు సత్యాగ్రహం సందర్భంగా ఈ రోజున ఇక్కడ ఆరుగురు వలంటీర్లు అరెస్టు కాబడ్డారు.

ఆహారోత్పత్తిని పెంచటానికి ప్రోత్సాహం
జిల్లాలు, రాష్ట్రాలకు బహుమతుల ఏర్పాటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5
వ్యవసాయోత్పత్తిని పెంచే విషయంలో ప్రోత్సాహం ఇవ్వటానికి గాను రేపటి నుంచి ఇక్కడ ప్రారంభం కాబోతున్న రాష్ట్రాల వ్యవసాయ మంత్రుల సమావేశం సందర్భంగా భారత ప్రభుత్వం జిల్లా స్థాయిలోను, రాష్ట్రాల స్థాయిలోను ఒక బహుమతుల పథకాన్ని ప్రకటించినది.

ఈ బహుమతుల పథకాన్ని ప్రస్తుతానికి తాత్కాలికంగా ఎనిమిది రాష్ట్రాలలో-పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, బీహార్, మధ్య ప్రదేశ్, బొంబాయి, మైసూర్, ఆంధ్ర ప్రదేశ్-అమలుపరుస్తారు. ఖరీఫ్ పంటల కాలానికి మిగతా రాష్ట్రాలలో దానిని అమలు పరుస్తారు.

అఖిల భారత శీపంటల పోటీ పథకానికి అదనంగా దానితో పాటు కొత్తగా ఇది ఏర్పాటు చేయబడుతున్నది.

ఆహార ధాన్యాల ఉత్పత్తి మొత్తంలో పెరుగుదల శాతాన్ని బట్టి బహుమతులు ఇవ్వబడతాయి.

గత మూడేళ్లలోని సరాసరి ఉత్పత్తి కంటె 15 శాతంగాని, అంతకు ఎక్కువగాని ఉత్పత్తిని పెంచిన జిల్లాలు, రాష్ట్రాలు బహుమతులు పొందటానికి అర్హత కలిగి ఉంటాయి.

బహుమతి పొందగలిగిన ప్రతిఒక్క జిల్లాకు 10 వేల రూపాయలు, రాష్ట్రాలకైతే ఒక్కొక్కదానికి 50 వేల రూపాయలు బహూకరించబడుతాయి.

దీనికి తోడు ఒక రాష్ట్రంలోఅన్నిటి కంటె అధికోత్పత్తిని సాధించినజిల్లాకు ఒక రాజకలశాన్ని ఎక్కువ ఉత్పత్తిని సాధించిన రాష్ట్రానికైతే ఒకరాష్ట్రీయ కలశాన్ని బహూకరిస్తారు.

నిర్మల్ మునిసిపల్ కమిటీ రద్దు
రాష్ట్రప్రభుత్వం నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 5
నిర్మల్ మునిసిపల్ కమిటీని రద్దు చేయటానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయించినది.

పై విషయాన్ని సి. సి. సి. సభ్యుడు శ్రీ వి. గంగాధర్ నేడిక్కడ వెల్లడించారు.

మునిసిపల్ కమిటీకి వ్యతిరేకంగా స్థానికపౌరులు ప్రభుత్వానికి అనేకఫిర్యాదులు చేసారని, వాటిలో బకాయిలను వసూలు చేయక పోవటం అన్నది ఒకటని శ్రీ గంగాధర్ తెలియజేసారు.

మునిసిపల్ కమిటీకి వ్యతిరేకంగా చేయబడిన ఆరోపణలను విచారించటానికి ప్రభుత్వం ఒక ఇన్‌స్పెక్టింగ్ ఆఫీసర్‌ను పంపిందని, ఆయన నివేదికను పురస్కరించుకొని కమిటీని రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినదని, ఈ విషయం కమిటీకి తెలియజేయబడినదని శ్రీ గంగాధర్ వివరించారు.

సిలోన్ నుంచి తరలి వచ్చిన వారికి ఉద్యోగ సౌకర్యం
మద్రాసులో స్పిన్నింగ్ మిల్లు స్థాపించాలని యోచన

మద్రాసు, ఫిబ్రవరి 5
సిలోన్ నుంచి పంపివేయబడిన భారతీయులకు ఉద్యోగ సౌకర్యం కల్పించటానికిగాను మద్రాసు రాష్ట్రంలో ఒక స్పిన్నింగ్ మిల్లును స్థాపించాలని యోచిస్తున్నట్టు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో హోం మంత్రి శ్రీ ఎమ్. భక్తవత్సలం నేడు తెలియజేశారు. ఈమిల్లుకు కేంద్రప్రభుత్వం ధన సహాయం చేయటానికి అంగీకరించినదని ఆయన అన్నారు.

పోర్టోనోవోలో ప్రదర్శనలు: బాష్పవాయుప్రయోగం
ఫెడరేషన్ ఏర్పాటుకు వ్యతిరేకంగా

పారిస్, ఫిబ్రవరి 5
పశ్చిమ ఆఫ్రికన్ రిపబ్లిక్ డాహోమే రాజధాని పోర్టోనోవోలో నిన్నటిదినం పార్లమెంటు భవనంవద్ద కొందరు ప్రజలు ప్రదర్శనలకు పూనుకోగా వారిని చెదరగొట్టటానికిగాను పోలీసులు బాష్పవాయువును ప్రయోగించినట్టు నేడు ఇక్కడికి జేరిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

పూర్వం ఫ్రెంచి పరిపాలనక్రింద ఉన్న డాహోమే రిపబ్లిక్ రాజ్యాంగం విషయంపై చర్చ లో పాల్గొనటానికిగాను సభ్యులు పార్లమెంటు భవనంవద్దకు వస్తుండగా, వారికీ ప్రదర్శకులకీ మధ్య సంఘర్షణ జరిగి 15 మందివరకు గాయపడ్డారు. పార్లమెంట్‌కు కొత్త ఎన్నికలు జరగాలని ప్రదర్శకులు నినాదాలు చేశారట. డాహోమే రిపబ్లిక్ పశ్చిమ నైగేరియాను ఆనుకొని ఉన్నది. వైశాల్యం 45,9000 చదరపుమైళ్ళు. ఫ్రెంచి నూతన రాజ్యాంగం ఆమోదించబడిన తర్వాత ఫ్రాన్స్‌లో ఒక భాగంగా అది స్వయం పరిపాలక దేశం అయినది. జనాభా 1,575,000.

నిన్న జరిగిన ప్రదర్శనలు కారణంగా రాజ్యాంగంపై చర్చను వాయిదా చేశారు. పార్లమెంట్ భవనంలో లోపల "డిప్యూటీల, స్థానాలను ఆక్రమించిన 100 మంది ప్రదర్శకులు రాజీనామా ఇవ్వండి రాజీనామా ఇవ్వండి" అని నినాదాలు చేశారు. డాహోమే, సెనెగల్ రాష్ట్రాలు, ఎగువవోల్టా, ఫ్రెంచి సుడాన్‌లను కలిపి ఒక ఫెడరేషన్ గా (మాలి ఫెడరేషన్) మార్చే ప్రయత్నాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

ఐసెన్‌హోవర్‌కు క్రుశ్చేవ్ ఆహ్వానం
రష్యాలో పర్యటించటానికి

మాస్కో, ఫిబ్రవరి 5
సోవియట్ యూనియన్‌లో కొన్నాళ్లు పర్యటించటానికి రావలసినదిగా ప్రధాని క్రుశ్చేవ్ ఈరోజున ఐసెన్‌హోవర్‌ను ఆహ్వానించారు. తన కూడా ఇష్టంవచ్చిన నచ్చిన వారిని ఎవరినైన తీసుకు రావచ్చునని, వారందరికీ హృదయపూర్వకంగా స్వాగతం ఇవ్వబడుతుందని క్రుశ్చేవ్ అన్నారు.

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెస్ ఆఖరి రోజు సమావేశంలో గావించిన ప్రసంగంలో శ్రీ క్రుశ్చేవ్ ఈ విషయాన్ని ప్రకటించి తిరిగి మమ్మల్ని ఆహ్వానించాలన్న పట్టింపులేకుండానే ఈ ఆహ్వానాన్ని అందజేస్తున్నామని ఆయనఅన్నారు.

జనవరి 28 వ తేదిన వాషింగ్‌టన్‌లో జరిగిన ఒక విలేఖరుల గోష్ఠిలో మికోయాన్ మాదిరి క్రుశ్చేవ్ అమెరికా రావటం అసంభవం అని ఐసెన్‌హోవర్ అన్న మాటలను ప్రస్తావించి తనకి అటువంటి కోరిక లేదనీ "చేసుకోవలసిన పనులు ఇక్కడే చాలా ఉన్నాయనీ" క్రుశ్చేవ్ అన్నారు.

యూనివర్శిటీ బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం

హైదరాబాద్, ఫిబ్రవరి 5
ఉస్మానియా, ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్శిటీలలో ఒకే మాదిరి నిబంధనావళిని ప్రవేశ పెట్టటానికి సంబంధించి గత నవంబర్‌లో రాష్ట్ర శాసన సభ ఆమోదించిన మూడు బిల్లులకు రాష్ట్రపతి తనఆమోదాన్ని తెలిపినట్టు గెజిట్‌లో నేడు ప్రకటించబడినది.

అసెంబ్లీ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపు తథ్యం
పి. సి. సి. వర్గాలలో ఆశాభావం

హైదరాబాదు, ఫిబ్రవరి 5
నంద్యాల, గజపతినగరం ఉప ఎన్నికలలో కాంగ్రెసు విజయం తథ్యమని పి. సి. సి. వర్గాల వారు ధీమాగా ప్రకటిస్తున్నారు.

నంద్యాల ఉప ఎన్నికలో కాంగ్రెసు అవలీలగా ప్రతి పక్షం వారిని ఓడించి, అసెంబ్లీలో తన సీటు నిలుపుకోగలదని పి.సి.సి. వర్గాల వారు అంటున్నారు. గజపతి నగరం నియోజక వర్గంలో మాత్రం తీవ్ర పోటీని ఎదుర్కొన వలసి వస్తుందని వారు అన్నారు. అయితే, ఈ నియోజక వర్గంలో కూడా కాంగ్రెస్ విజయం సాధించగలదని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. క్రింటిసారి ఈ నియోజక వర్గంలో సోషలిస్టు అభ్యర్థి గెలిచారు.

గజపతి నగరం నియోజక వర్గంలో పర్యటించి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు నిన్న నగరానికి తిరిగి వచ్చారు.

పార్లమెంటులో సోషలిస్టు పక్షం నాయకుడు శ్రీ పి. వి. జి. రాజుగారు గజపతినగరంలో సోషలిస్టు అభ్యర్థి తరపున ప్రచారం చేయటానికిగాను నిన్నటి దినం బైల్దేరి వెళ్ళారు.

గాంధీ, లింకన్ ప్రదర్శనం

హైదరాబాద్, ఫిబ్రవరి 5
అబ్రహామ్ లింకన్ 150 వ జయంతి సందర్భంగా ఎగ్జిబిషన్ ఆవరణంలో ఈ రోజున గాంధీ-లింకన్ ప్రదర్శనానికి పార్లమెంటు సభ్యుడు శ్రీ మీర్ అక్బర్ అలీఖాన్ ప్రారంభోత్సవం జరిపారు.

కొత్త పన్నులు విధించకుండా ఆదాయాభివృద్ధికి కృషి
కార్పొరేషన్‌లో ప్రతిపక్షనాయకుని సూచనలు: బడ్జెట్ పై చర్చ

హైదరాబాద్, ఫిబ్రవరి 5
వచ్చే సంవత్సరం బడ్జెట్ ను పరిశీలించటానికిగాను మేయర్ శ్రీ కృష్ణస్వామి ముదిరాజ్ అధ్యక్షతన నిన్నటిదినం హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సమావేశమైనప్పుడు, కొత్తపన్నులను విధించటం గురించి, వారి సౌకర్యాలను కల్పించటం గురించి చర్చలు సాగినవి.

స్థాయీసంఘం అధ్యక్షుడు శ్రీ కె. రామచంద్రరెడ్డి కార్పొరేషన్ సమావేశంలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన విషయం పాఠకులకు విదితమే.

చర్చను ప్రారంభించిన శ్రీ యర్రగొండ సత్యనారాయణగారు పూర్వం వలెనే ప్రభుత్వం కార్పొరేషన్‌కు ఈయేడాదికుడా 10 లక్షల రూపాయల గ్రాంటు ఇవ్వగలదని ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. మునిసిపల్ కార్పొరేషన్‌కు ఇటీవల స్వాధీనం చేయబడిన పైనేజ్ శాఖ పట్టి ఖర్చుశాఖ మాత్రమే. పైనేజ్ శాఖ నిర్వహణ భాధ్యతను కార్పొరేషన్‌కు అప్పగించినందుకు లవ పైట్టి అక్షేపణ లేదు కాని, ఆదాయాన్ని తెచ్చిపెట్టే శాఖలను కార్పొరేషన్ స్వాధీనం చేయటం అవసరమని మాత్రం ఈ సందర్భంలో పేర్కొనక తప్పదని శ్రీ సత్యనారాయణగారు అన్నారు కార్పొరేషన్ ఆదాయాన్ని వృద్ధిచేసే టటువంటి పథకాల గురించి మాత్రమే ప్రస్తుతం ఆలోచించవలసి ఉన్నది సిమెంట్ రోడ్లపై ఖర్చును తగ్గించాలని కూడా శ్రీ సత్యనారాయణ అన్నారు

బడ్జెట్‌లో ఆదాయ వ్యయాలను సరిపెట్టినందుకు శ్రీ గులామ్ అజ్జల్ బియచానీ స్థాయీ సంఘం సభ్యులను అభినందించారు.

నిర్మాణం పనులను మరింత చురుకుగా సాగించటానికి గాను వర్క్సు కమిటీకి ఎక్కువ స్వాతంత్ర్యం, ముఖ్యంగా ఫిర్యాదులను స్వీకరించే అవకాశం ఇవ్వబడాలని శ్రీ బన్సీలాల్ అన్నారు.

పన్నుల రుపేణా ఎక్కువ ఆదా

(మిగత 4వ పేజీలో)

జంటనగరాలలో అక్రమ వాయిదా వ్యాపారం
ఐదు సంస్థలపై పోలీసుల దాడి

హైదరాబాద్, ఫిబ్రవరి 5
గుర్తించబడిన వాయిదా వ్యాపార సంఘాలలో సభ్యత్వం లేదుండానే పత్తి, సూనె విత్తుల వాయిదా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారని పూర్వర్డ్ మార్కెట్స్ కమిషన్ పాలు అందజేసిన సమాచారాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ పోలీసువారు జంట నగరాలలో కొన్ని ఫర్మలపై దాడి జరిపారు.

ఈ ఫర్మల్- హైదరాబాద్‌లో 4, సికిందరాబాద్‌లో ఒకటి- నుంచి అకౌంట్ పుస్తకాలు, పత్రాలు, ఇతర కాగితాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్న ఫార్వర్డ్ మార్కెట్స్ కమిషన్ జారీ చేసిన ఒక పత్రికా ప్రకటనలో "డబ్బా వ్యాపారం" అనే పేరుతో జంట నగరాలలో భారీఎత్తున సాగుతున్న అక్రమ వాయిదా వ్యాపారాన్ని అరికట్టడానికే ఈ చర్య గైకొనబడినట్టు తెల్పబడింది.

ఈ విధంగా వ్యాపారం సాగించటం 1952 సంవత్సరపు ఫార్వర్డ్ కంట్రాక్టుల [క్రమబద్ధీకరణ] చట్టం నిబంధనలను ఉల్లంఘించటం అవుతుంది.

న్యూఢిల్లీకి ఆఫ్ఘన్ ప్రధాని ఆగమనం
విమానాశ్రయంలో ఘనస్వాగతం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5
ఆఫ్ఘనిస్థాన్ ప్రధానమంత్రి సర్దార్ మహమ్మద్ దావుద్ భారత దేశంలో ఎనిమిది రోజులు పర్యటించటానికిగాను నేడు ఇక్కడకు వచ్చారు.

ప్రధాని శ్రీ నెహ్రూ, ఢిల్లీ మేయర్ శ్రీమతి అరుణా అసఫాలీ, కేంద్ర మంత్రులు, తదితర ప్రముఖులు ఆఫ్ఘన్ ప్రధానికి విమానాశ్రయంలో మనస్వాగత మిచ్చారు.

తన భారతదేశ పర్యటనవల్ల ఇండో-ఆఫ్ఘన్ స్నేహసంబంధాలు దృఢతరం చేయగలవని సర్దార్ దావుద్ యీ సందర్భంలో ఆశాభావం ప్రకటించారు.

రాజధానిలోనిఆఫ్ఘన్ పౌరులు పెక్కుమంది విమానాశ్రయానికి వచ్చారు. శ్రీ దావుద్ ప్రధాని నెహ్రూతో కలసి రాష్ట్రపతి నిలయానికి వెడుతుండగా అసంఖ్యాకంగా పూల మాలలు, పుష్ప గుచ్చాలు సమర్పించబడినవి.

ఆఫ్ఘన్ ప్రధాని ఢిల్లీ చేరుకునే సమయానికి ప్రధాని శ్రీ నెహ్రూ బెంగుళూర్ నుంచి తిరిగి వచ్చారు.

ప్రధాని సర్దార్ దావుద్ విమానం నుంచి దిగిన వెంటనే శ్రీ నెహ్రూ ఆయనతో కరచాలనం చేశారు, మేయర్ శ్రీమతి అరుణా అసఫాలీ సర్దార్ దావుద్‌కు పరిచయం చేయబడ్డారు. శ్రీమతి అసఫాలీ ఆయనను పూలమాల వేసి స్వాగత మిచ్చినది. కర్వాతమంత్రులు ఆయనకు పరిచయం చేయబడ్డారు.

ఆఫ్ఘనిస్థాన్, భారత దేశాలజాతీయ గీతాల ఆలాపన జరుగుతుండగా సర్దార్ దావుద్ సైనిక దళాలు సమర్పించిన సైనిక వందనాన్ని స్వీకరించారు.

విమానాశ్రయానికి వచ్చిన ఆఫ్ఘన్ బాలబాలికల వద్దకు సర్దార్ దావుద్ వెళ్ళినపుడు ఆయనపై పుష్పవర్షం కురిపించబడినది.

సర్దార్ దావుద్, ప్రధాని శ్రీ నెహ్రూ గార్లు వేదికపైకి వెడుతున్నపుడు, ప్రజలు జయజయ ధ్వానాలు చేశారు. లాంఛన ప్రాయంగా శ్రీ నెహ్రూ స్వాగతోపన్యాస మిచ్చారు.

(మిగతా 4 వ పేజీలో)

విళంబినామ సంవత్సరం
శుక్రవారం, ఫిబ్రవరి 6, 1959
పుష్య బ॥ చతుర్థశి
చతుర్థశి రా॥ 1-29
ఉ॥ షా॥ రా॥ 9-57
శే॥ వర్జ్యం ఉ॥ 7-50 కు
వర్జ్యం రా॥ 1-57 కు

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు
సంపాదక వర్గం: 4402
మేనేజ్‌మెంట్: 4950

శుక్రవారం, ఫిబ్రవరి 6, 1959

భారత సోషలిస్టుల కింకర్తవ్య స్థితి

సోషలిస్టు జపం చేస్తే నేకాని రాజకీయంగా మోక్షం లేదన్న అభిప్రాయం మన రాజకీయ వాదులలో దృఢంగా ఏర్పడటం ఒక విధంగా శుభ సూచకమే. ప్రజానీకంలో సోషలిస్టు చైతన్యం కలిగిందనటానికి ఇది ప్రత్యక్ష నిదర్శనం.

అయితే, ప్రజా స్వామ్యంలో మంత్రాలకు చింతకాయలు రాలవు. సోషలిస్టు జపం చేసినంత మాత్రాన ప్రయోజనం లేదు. సోషలిజాన్ని సాధించాలంటే అంగబలం, ప్రజాబలం అవసరం. ప్రజాబలాన్ని సంపాదించాలంటే ప్రజల్లో చొచ్చుకొని నిర్మాణాత్మక కృషి సాగించాలి. సోషలిస్టులు ఎన్నడూ ఈ విధంగా కృషి చేసిన పాపాన పోలేదు. పడక కుర్చీ రాజకీయ వాదులేకాని వారు కార్యశూరులు కారు. ప్రజాబలాన్ని సాధించటానికి చేయ వలసిన కృషి చేయక పోగా, లేని బలాన్ని తెచ్చి పెట్టుకొనటానికి సోషలిస్టులు కృత్రిమ మార్గాలను అనుసరిస్తూ వచ్చారు. ప్రభుత్వం చేస్తున్న తప్పిదాలను గురించి కంఠశోష, లేనిపోని ఆందోళనలను లేవదీయటం, ఎవరితో పడితే వారితో పొత్తులు కుదుర్చుకొనటం ఇత్యాది వెర్రి చేష్టల వల్ల నిరాశా నిస్పృహలే తప్పించి వేరొక ప్రయోజనం సిద్ధించలేదు. సోషలిస్టు పార్టీలో ఏదో ఒక తీరని తీవ్రమైన లోటు ఉన్నట్టు క్రమంగా ప్రతి ఒక్కరికీ తోచింది. ఈ అభిప్రాయం ఎప్పుడైతే అంకురించిందో, పార్టీ క్రమంగా క్షీణించటం ప్రారంభించింది; ఆఖరుకు విచ్ఛిన్న దశను కూడా ఎదుర్కొన వలసి వచ్చింది.

సోషలిస్టులలో చీమ మిరప కాయల మనుకొనేవారు, సోషలిజం గురించి మాట్లాడే హక్కు తమ ఒక్కరికే ఉన్నదన్న అహంభావంతో, డాక్టర్ లోహియా నాయకత్వాన, ప్రజా సోషలిస్టు పార్టీ నుంచి విడిపోయి, ఒక కొత్త పార్టీని స్థాపించుకొన్నారు. డాక్టర్ లోహియా వ్యక్తిగతాభిప్రాయాలేమైనప్పటికీ, లోకం అనుకొన్న విషయం ఏమిటంటే, లోహియా వర్గం వైదొలగటంతో ప్రజా సోషలిస్టు పార్టీ బలహీనమైనప్పటికీ, పూర్వం ఆ పార్టీలో కానవచ్చిన వెర్రి లక్షణాలు మట్టుకు అంతరించి పోయాయి. పూర్వం వలె అడ్డు చెప్పే వారు ఎవరూ లేక పోవటం మూలంగా డాక్టర్ లోహియా పార్టీలో సైద్ధాంతిక ఛాందసం, తదితర లక్షణాలు మరింత తీవ్ర రూపం ధరించినవి. వీటిని పురస్కరించుకొని లేవదీసిన ఉద్యమాలు నీళ్ళు కారిపోయి, పార్టీ మరింత అప్రతిష్టపాలు కావటంతో పార్టీలో నిరంకుశ ధోరణి తల ఎత్తినది. ఈ ధోరణిని సహించలేక శ్రీ పి.వి.జి రాజు ప్రభృతులు పార్టీ నాయకత్వాన్ని ధిక్కరించటం, వారిని పార్టీ అధిష్ఠాన వర్గం బహిష్కరించటం, తుదకు పార్టీ విచ్ఛిన్నమైపోయే పరిస్థితి ఏర్పడటం అందరికీ తెలిసిన విషయాలే.

అయితే, సోషలిస్టు పార్టీ తిరుగుబాటు వర్గం నాయకుడైన శ్రీ పి.వి.జి. రాజుగారు ఇటీవల పత్రికా విలేఖరుల గోష్ఠిలో వెల్లడించిన అభిప్రాయాలు దేశంలో ఆరోగ్యప్రదమైన, సలక్షణమైన ప్రతిపక్షం ఏర్పడటానికి అవకాశం లేక పోలేదన్న ఆశను రేకెత్తించినవి. ఈ ఆశాభావం కలగటానికి మొదటి కారణం శ్రీ రాజు ప్రభృతులు ఇంతకు ముందు జరిగిన లోపాలను, పొరపాట్లను గుర్తించటమే గాక, వాటిని సరిదిద్దుకోవాలన్న ధోరణిని కూడా వ్యక్తం చేయటమే. సైద్ధాంతికమైన ఛాందసం వల్ల గాని, తత్సంబంధమైన పవిత్రత తమలోనే కరడు కట్టుకొని ఉన్నదన్న దురహంకారం వల్ల గాని, తమాషా చర్యలవల్ల గాని, అర్థరహితమైన ఆందోళనలవల్లగాని, దృఢమైన పార్టీని నిర్మించటం అసంభవమని, వాస్తవిక దృక్పథంతో నిర్మాణాత్మక కృషి సాగిస్తేనే ప్రజలు హర్షిస్తారని శ్రీ పి.వి.జి. రాజు ప్రభృతులు ఇప్పటికైనా గుర్తించటం నిజంగా మెచ్చదగిన విషయం. మరొక ఆశాజనకమైన విషయం ఏమిటంటే లోహియా పార్టీ నుంచి బహిష్కరింపబడిన సోషలిస్టులు ప్రజాసోషలిస్టులతో చేతులు కలిపి, కాంగ్రెస్ వెలుపల ఉన్న సోషలిస్టులను ఒక త్రాటి క్రిందకు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నారు.

అయితే, ఒకే దేశంలో రెండు సోషలిస్టు పార్టీలకు అవకాశం ఉంటుందా అన్నది చర్చనీయాంశమైన విషయం. దీనిని కాలమే నిర్ణయించాలి. కాని సోషలిస్టుల మనుకొనే వారు కాంగ్రెస్ కూడా చిత్తశుద్ధితో సోషలిజాన్ని సాధించటానికి కృషి చేస్తున్నదన్న విషయాన్ని విస్మరించటం ఆత్మహత్యా సదృశమే కాగలదు. కాంగ్రెస్ సోషలిజం వట్టి బూటకమంటే ఇప్పుడు నమ్మేవారెవరూ లేరు. నాగపూర్ నిర్ణయాల పట్ల కాంగ్రెస్ పార్టీలోని కొన్ని వర్గాలలో పుట్టిన గగ్గోలును గమనించిన తర్వాత కూడా సోషలిస్టు సమాజ స్థాపన విషయంలో కాంగ్రెస్ నాయకుల చిత్తశుద్ధిని శంకించటం శుద్ధ అవివేకం. కాంగ్రెస్ నుంచి విడిపోయిన వర్గాలు సోషలిస్టుల బంధువులని భావించటం, వారితో చేతులు కలపటానికి ప్రయత్నించటం మరీ ప్రమాదకరం.

శ్రీ ఢేబర్ గ్వాలియర్ రాక

గ్వాలియర్, ఫిబ్రవరి 5

గ్వాలియర్ నగరానికి పరిసర ప్రదేశాలలో ఉన్న గ్రామాలలో పాదయాత్ర పూర్తిచేసుకొని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ఢేబర్ నేడు ఇక్కడికి వచ్చారు.

వాషింగ్‌టన్, ఫిబ్రవరి 4

అమెరికా నిన్నరాత్రి ఒక ఖండాంతర రాకెట్‌ను ప్రయోగించినట్టు, అది పూర్తిగా విజయవంతమైనట్టు అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నేడు వెల్లడించారు.

సంపాదక లేఖలు

అన్నీ అతిశయోక్తులే

ఆర్యా!

ఫిబ్రవరి 8వ తేదీ ఆంధ్రజనత సంచికలో జనవరి 8వ తేదీతో వున్న రెండవ పుటలో "ధ్వని-ప్రతిధ్వని" శీర్షిక క్రింద కూచిమంచివారు తమ కలం ద్వారా వెలువరించిన అతిశయోక్తులకు ఒక పత్రికా రచయితగా నాకు నేను చింతిస్తూ, తమ పత్రికలో పత్రికా స్వాతంత్ర్యాన్ని గౌరవిస్తారనిఆశిస్తూ ఈ రెండు వాక్యాలు వ్రాస్తున్నాను.

కూచిమంచివారు వివరించినట్లుగా బహుశా ఆచార్య రంగాగారు దురదృష్ట జాతకుడు అయితే అయి వుండవచ్చు. కాని ఆయన, ఆయనవర్గం అభివృద్ధి నిరోధక శక్తులకు కూడలిగా వ్యవహరించి, ఆంధ్ర దేశంలో అపఖ్యాతి గాంచిన దనడం, సోదాహరణలు యివ్వక వ్రాసుకు పోవడం, రచయిత బాధ్యత తెలియకుండా మేధకు తట్టిన ప్రలాపాలతో వెలుగులేని నిరాశా తెలుగు పదాలను కూడగడుతున్నాడని పాఠకుడికి అర్థం అవుతుంది. కూచిమంచివారి దృష్టిలో రంగాగారు భూ సంస్కరణలకు వ్యతిరేకి అనిగదా? రంగాగారు కేవలం భూ సంస్కరణలు వద్దని అనడం లేదే? బస్తీలలో లక్షలకు లక్షలు అర్జించిన వ్యక్తుల ఆస్తిపై కూడా పరిమితి పెట్టమని ఆయన వాదిస్తున్నారు కాని, భూమి సంస్కరణ చేయవద్దని అనడం లేదు. బస్తీలలో లక్షలకొలది ఖరీదుచేసే మిద్దెలు సంపాదించిన వ్యక్తిపై పరిమితి లేకపోగా, చిరకాలం కష్టిస్తూ, కొద్దోగొప్పో భూమి సంపాదించుకున్న రైతు ఆస్తిపై పరిమితి ఎందుకో కూచిమంచివారు సెలవిస్తారా? ఇద్దరూ మనుషులే కదా? విభిన్నమైన సోషలిజాలు ఎందుకండి కూచిమంచివారూ?

రైతును నిర్వచిస్తూ, రంగాగారి రైతు వేలాది ఎకరాలుగల భూస్వామి అన్నారు కూచిమంచివారు. అలాగయితే ఆంధ్ర దేశంలో ఇలాంటి వేలాది ఎకరాల రైతులు ఎంతమంది వున్నారో సెలవిస్తారా మహాశయా? కనీసం ఆయన వెంబడి తిరిగే అనుచర వర్గంలో ఎంతమంది వ్యక్తులకు వేలు ఎకరాలు వున్నవో నిరూపించి తమరు ధ్వని ద్వారా ప్రతిధ్వనించే చిత్తశుద్ధి పత్రికా రచనను నిరూపించుకొనండి మహాశయా?

"ప్రభుత్వాధికారాన్ని హస్తగతం చేసుకుని తక్కిన వర్గాలన్నింటిని కాలరాచి వెయ్యడం ఫాసిస్టుల లక్షణం," అని ఫాసిజానికి ఒక నిర్వచనం యిచ్చారు. ఈ నిర్వచనం అక్షరాలా ప్రస్తుతం సంజీవరెడ్డిగారు నడుపుతున్న మంత్రి మండలికి అన్వయిస్తుంది. ఐక్యకాంగ్రెస్ పేరుతో అధికారాన్ని చేపట్టి, ఓటర్లను నిర్లక్ష్యం చేసి, తమలో భాగస్వాములుగా వున్న లోక్, ప్రజా పార్టీల వారిని తృణీకరించి ప్రస్తుతం విభజించి పాలిస్తున్న సంజీవరెడ్డిదా ఫాసిజం తత్వం, లేక ఆంధ్రకాంగ్రెస్‌కు జీవం పోసి, రాష్ట్రంలో కాంగ్రెస్ చావకుండా బ్రతికించిన రంగాగారిదా ఫాసిజం. ఎవరిది మహాశయా?

కూచిమంచివారు ధ్వనిలో అంతా ప్రతిధ్వనించలేక కొంత చరిత్ర వ్రాసుకు పోయారు. చివరి ప్యారాలో విజయవాడలో ఇటీవల తిరుగుబాటుదార్లు చేసిన తీర్మానం తెలివితక్కువదని కూచిమంచివారి అభిప్రాయం. ఎవరిది తెలివితక్కువపనో, ఆంధ్ర దేశంలోని శాసన సభ్యులంతా ఒక్కసారి రాజీనామా చేసి ఎన్నికల ముందు నిలబడితే ప్రజలు తీర్పు యిస్తారు. ఈ విషయంలో కూచిమంచివారుగాని, నేనుగాని ప్రతిధ్వనించవసరంలేదు. తిరుగుబాటు దార్లకు రంగాగారి సానుభూతి వుందని కూచిమంచివారు అభిప్రాయ పడుతున్నారు పాపం ఇది కేవలం వారి దూర దృష్టి లేమి వల్లనే.

కుమారి అన్నపూర్ణ
హైదరాబాద్

కార్మిక సంఘాల చట్టం సవరణ అవకాశాలు

రాష్ట్ర ప్రభుత్వం యోచన

హైదరాబాద్, ఫిబ్రవరి 4

కార్మిక సంఘాల చట్టాన్ని అమలుపరచటంలో ఉదృవిస్తున్న చిక్కుల దృష్ట్యా చట్టాన్ని సవరించటం అవసరం కాగలదేమో పరిశీలించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖను కోరినది.

అవసరమైతేగు సవరణలుసూచించవలసిందిగా కూడా కోరబడినది చట్టాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత కార్మికశాఖ ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పిస్తుంది. కార్మిక శాఖ నివేదికను ప్రభుత్వం రాష్ట్ర కార్మిక సలహా సంఘానికిఅందజేసిపరిశీలించవలసిందిగా కోరుతుంది.

లాహోర్, ఫిబ్రవరి 4

పెషావర్ వద్ద నిన్న పెద్ద వర్షం కురిసిన ఫలితంగా కొన్ని ఇళ్ళు కూలి 18 మంది మరణించారు.

పాకిస్తాన్‌లో అమెరికాచే క్షిపణి స్థావర నిర్మాణం

న్యూస్ వీక్ వెల్లడి: పాక్ ప్రభుత్వ ఖండన

కరాచీ, ఫిబ్రవరి 4

పాకిస్తాన్ కోసం అమెరికా ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దు ప్రాంతంలో ఉన్న కొండలలో ఒక క్షిపణి స్థావరాన్ని రహస్యంగా నిర్మిస్తున్నదని అమెరికన్ వార పత్రిక "న్యూస్ వీక్" వ్రాసినట్టు స్థానిక పత్రికలు ప్రకటించిన వార్తను పాక్ ప్రభుత్వం నేడు ఖండించినది.

విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు ఈవిషయం పూర్తిగా నిరాధారమైనదని అన్నారు.

న్యూస్ వీక్ తనకు అభిజ్ఞ వర్గాల ద్వారా ఈ విషయం తెలిసినదంటూ ఇంకా ఇలా వ్రాసినది: ఇది థార్, జుపిటర్ లాటి మధ్యశ్రేణి క్షిపణుల స్థావరం కావచ్చునని విశ్వసించబడుతున్నది.

"ఒక పక్షం రోజులక్రితం పాకిస్తాన్ పత్రికలు ఈ స్థావరానికి సంబంధించి ఒక బ్రిటిష్ వార్తా పత్రిక వ్రాసిన వార్తను ప్రచురించారు. ఆ వార్తలో బ్రిటిష్ పత్రిక కార్యాలయ ప్రతినిధి ఈ స్థావరాన్ని "లాహోర్, పెషావర్‌ల మధ్య ఒక చోట" తాను స్వయంగా చూచానని వ్రాశాడు. క్షిపణి స్థావర నిర్మాణం కోరకే అక్కడ పని జరుగుతున్నదని తనకు తెలిసినట్టు కూడా ఆయన వ్రాశాడు.

బ్రిటిషురాణి ఇండియా పర్యటన

త్వరలోనే సంభవమని లండన్ సంపాదకుని సూచన

లండన్, ఫిబ్రవరి 3

ఒకవిధంగా కామన్‌వెల్త్ దేశాలలో ఉత్తమోత్తమైన భారతదేశం, ఎడింబరో ప్రభువుకు ఘనమైన స్వాగతాన్ని సమర్పించినదని, త్వరలోనే ఎలిజబత్ రాణికి కూడా స్వాగతమిచ్చే అవకాశం దానికి లభించనున్నదని, రాజకుటుంబ వ్యవహారాలపైన నిర్మొహమాటంగా వ్యాఖ్యానించే ఆల్ ట్రిఛామ్ ప్రభువు నేడిక్కడ అన్నారు.

పసలేని బ్రిటిష్ రాజకీయవేత్త మాక్మిలన్‌ను కూడా ఉత్సాహంతో ఆహ్వానించిన భారతదేశం, ప్రిన్స్‌ఫిలిప్‌కు హృదయ పూర్వక సన్మానాన్ని సమర్పించటంలో ఆశ్చర్యమేమీ లేదని, పరిస్థితులు ఇప్పుడు జరిగినదానికి భిన్నంగా ఉంటాయని భావించటం నిరాశావాదులకు మాత్రమే చెల్లుతుందని కూడా వ్యాఖ్యాత ఆల్ ట్రిఛామ్ అన్నాడు.

పై విషయాలన్నీ ఆల్ ట్రిఛాము తన మాసపత్రిక నేషనల్ రెవ్యూలో వ్రాశాడు.

అందులో ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"కామన్‌వెల్త్ రాజ్యాల అధినేత్రికి భర్తగాను, లార్డ్ మౌంట్‌బాటన్‌కు మేనల్లుడుగాను ప్రిన్స్‌ఫిలిప్, భారతదేశంలో అత్యద్భుతంగా సన్మానితుడు కావటానికి అర్హతకలిగి ఉన్నాడు.

తమ నాయకులకృషి ఫలితంగా ప్రస్తుత స్థాయిని అందుకున్న కామన్‌వెల్త్ దేశాల అధినేత్రిపట్ల తమకుగల సుహృద్భావాన్ని వెల్లడించుకునే సదవకాశం అనతికాలంలోనే భారతీయులకు లభిస్తుందని మనం ఆశించవచ్చు.

కామన్‌వెల్త్ దేశాలలోకల్లా పెద్దది, కొన్ని విషయాలలో వాటిలన్నింటికి తలమానికమైనదిఅయిన భారతదేశాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను స్వయంగాగ్రహించే అవకాశం ఎలిజబత్ రాణికి కూడా ముదావహం కాకపోదు.

బ్రిటిషుప్రధాని రష్యా పర్యటన

అభిజ్ఞవర్గాల ధృవీకరణ

లండన్, ఫిబ్రవరి 4

బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ వచ్చే మూడు వారాలలో రష్యాకు వెళ్ళి ప్రధాని నికిటా కృశ్చేవ్‌ను కలుసు కొంటారని అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

మాక్మిలన్ వెంట విదేశాంగ కార్యదర్శి సెల్విన్ లాయిడ్ కూడా వెడతారట.

జమ్ము సచివాలయంలో అగ్ని ప్రమాదం

జమ్ము, ఫిబ్రవరి 4

జమ్ము సచివాలయ, ఆడిట్ కార్యాలయంలో ఈరోజున నిప్పంటుకొన్నది. అగ్నిమాపక దళం వారు రెండు గంటల సేపు ప్రయత్నించి మంటలను చల్లార్చారు.

కొన్ని పైళ్ళు, కొంత ఫర్నిచర్ నష్టమైనది.

ముగ్గురు ఇరాకీ ప్రముఖులకు మరణ దండన

డెమాస్కస్, ఫిబ్రవరి 4

ఇరాక్ విప్లవ సైనికకోర్టు ఈరోజున మాజీ అంతరంగిక వ్యవహారాల మంత్రి సైద్ ఖజాజ్‌కు, బాగ్దాద్ మాజీ గవర్నర్ అబ్దుల్ జబ్బార్ ఫెహమిర్‌కు, మాజీ రక్షణ శాఖ డైరెక్టర్ జనరల్ బహజత్ అతియాకు మరణ దండన విధించినట్టు బాగ్దాద్ రేడియో నేడు ప్రకటించినది.

ఖజాజ్ విప్లవానికి పూర్వం నాల్గు సంవత్సరాలు అంతరంగిక వ్యవహారాల మంత్రిగా పనిచేసాడు.

1958లో బాసరా పెట్రోలియమ్ కార్మికులు సమ్మె చేసినప్పుడు కాల్పులు జరుపవలసినదిగా ఉత్తర్వులు జారీ చేశాడని ఆయనపై ఆరోపించబడినది. ప్రజలను భీకావహులను చేయటానికి ప్రయత్నించాడని కూడా ఆయనపై ఆరోపించబడినది.

విప్లవ సమయానికి బాగ్దాద్ గవర్నర్‌గా ఉన్న ఫెహమీపై విద్యార్థి ప్రదర్శకులను హత్య చేశాడని, బాగ్దాద్ జైలులోని రాజకీయ ఖైదీలను హత మార్చాడని ఆరోపించబడింది.

రక్షణశాఖ మాజీ డైరెక్టర్ జనరల్‌పై ప్రజల నుంచి నేరాంగీకార వాఙ్మూలాలు పొందటానికి వారిని హింసిస్తూ అనేకమందిని చంపేశాడని ఆరోపించబడింది. ఆయన ఉత్తర్వు పైనే పోలీసుశాఖలు కూడా జరిగినట్టు ఆరోపించబడింది.

మికోయాన్ అమెరికా పర్యటన వల్ల కల్గిన లాభనష్టాలు

కృశ్చేవ్ వివరణ

మాస్కో, ఫిబ్రవరి 4

రష్యా ఉప ప్రధాని మికోయాన్ అమెరికా పర్యటనవల్ల కొన్ని లాభాలు, కొన్ని నష్టాలు కూడా ఉన్నాయని, అయితే మొత్తం మీద అది మంచిదేనని ప్రధాని నికిటాకృశ్చేవ్ నేడు అన్నారు.

సిలోన్ జాతీయ దినోత్సవం సందర్భంగా ఆదేశ రాయబారి కార్యాలయంలో జరిగిన విందులో పశ్చిమ రాజ్యాల రాయబారులతో మాట్లాడుతున్న సమయంలో కృశ్చేవ్ పై విధంగా అన్నారు.

అసుయాయులు లేని అమెరికన్ 'మత గురువు'

ఆఫ్రికా రాజుగా తనకుతాను ప్రకటించుకొన్నాడట

పారిస్, ఫిబ్రవరి 2

అమెరికన్ మత గురువునని చాటుకునే హోమర్ ఎ. టామిల్‌సన్ ఇటీవల ఒక చోటు నుంచి మరొక చోటికి సులువుగా తరలించటానికి వీలైన ఒక అల్యూమినియంసింహాసనాన్ని తయారు చేయించుకుని దానిని తన ఇష్టంవచ్చిన చోట నెలకొల్పుకుంటూ దేశమంతటా దర్బారులు జరుపుతోవాలని ప్రయత్నిస్తున్నాడు.

నేడు పారిస్‌లోని ఒక నడి వీధిలో స్థాపింపబడిన తన అల్యూమినియం సింహాసనంపైన దర్జాగాకూర్చుని ఆ "మత గురువు" తాను ఆఫ్రికారాజునని ప్రకటించుకోవటం జరిగింది.

హోమర్ వయస్సు 66 సంవత్సరాలు. ఆయన నేటి ఉదయమే న్యూయార్కునుంచి పారిస్‌కువచ్చాడు. ఇక్కడి నుంచి ఆయన 40 రోజులు ప్రయాణం సాగించి ఆఫ్రికన్ రాష్ట్రాలలో అడుగుపెట్టాలని అనుకుంటున్నాడు. తన "ఫీఠం" పఠావ ప్రపంచమంతటా శాంతి ఉద్యమ దుమారాన్ని లేవదీయాలని కూడా ఆయన ఆకాంక్షిస్తున్నాడు.

బంగారు నీరు ఊదబడిన ఇనుప కిరీటాన్ని ధరించిన హోమర్ నేడు నడి వీధిలోని తన సింహాసనం పైన కూర్చుని ఆ దారిని వచ్చి పోయేవాళ్ళందరినీ ఆహ్వానించటం జరిగిందని, కాని, వాళ్లెవరు ఆయన ఆహ్వానాన్ని స్వీకరించకుండా తమ చలిబాధతో తాము చకచకా ముందుకు సాగిపోయినారని, ఆ పరిస్థితినంతను గ్రహించి, పై "మత గురువు" ఆ వెంటనే తన సింహాసనంతో సహా అక్కడి నుంచి లేచి వెళ్ళిపోయినాడని తెలుస్తున్నది.

ఆటలలో కేంద్ర శిక్షణాలయం ఆవశ్యకత

కేంద్ర ప్రభుత్వానికి స్పోర్ట్సు కమిటీ సిఫారసు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

గత సంవత్సరం జూలై మాసంలో ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు పాటియాలా మహారాజు నాయకత్వాన కేంద్ర ప్రభుత్వంచే నెలకొల్పబడిన స్పోర్ట్సు కమిటీ కేంద్ర విద్యామంత్రి శ్రీ డాక్టర్ కె. యల్. శ్రీమాలికి నేడు తన నివేదికను సమర్పించుకున్నది.

11 మంది సభ్యులుకలపై కమిటీ కేంద్రానికి చాలా సూచనలు చేసినది.

మన దేశంలో శిక్షకుల అవసరం ఎంతైనా ఉన్నదని, కేంద్ర ప్రభుత్వం, ఆ విషయంలో, అవసరమని తోస్తే ఒక విదేశ నిపుణుని సహకారంతో అయినా దానికి తగిన ఒక పథకాన్ని తయారు చేయాలని, పై శిక్షకులకుఎప్పటికప్పుడు శిక్షణ కోరేవారిని అప్పగించే ఏర్పాట్లు ముందుగానే జరప బడాలని కూడా పై కమిటీ నివేదికలో పేర్కొనబడినది.

వివిధ ఆటలలోను ప్రథమశ్రేణికి చెందిన శిక్షకులను తయారు చేయటానికి వెంటనే కేంద్ర శిక్షణాలయం ఒకటి నెలకొల్పబడాలని కూడా పై కమిటీ కేంద్రానికి సిఫార్సు చేసింది.

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు పెన్షన్ సౌకర్యం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

దేశం మొత్తంమీద సగటున 25,000 మంది కేంద్ర ప్రభుత్వోద్యోగులు ప్రతి సంవత్సరం పెన్షనుసౌకర్యాలను పొందుతున్నారు. 1955 నుంచి 1957 వరకుగల మూడు సంవత్సరాలకు లభ్యమైన వివరాలు ఆధారంగా తేల్చిన ఈ సగటు సంఖ్యలో రక్షణ శాఖల సిబ్బందీ కూడా చేరి ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రతి ఉద్యోగి 55 సంవత్సరాల వయస్సు నిండగానే సాధారణంగా రిటైరు అవుతాడు. అయితే ఆ ఉద్యోగి పెన్షను సౌకర్యం పొందడానికి కనీసం 10 సంవత్సరాల సర్వీసు కలిగివుండాలి. ప్రతి ఉద్యోగికి లభించే పెన్షను ఆయన మొత్తం చేసిన సర్వీసు కాలాన్ని బట్టి వుంటుంది. అఖిల భారత సర్వీసు ఉద్యోగులు మినహా యితర ఉద్యోగులకు అన్నీ అనుకూలంగా ఉంటే లభించగల పెన్షను గరిష్ఠ మొత్తం నెలకు 675 రూపాయలు లేక సర్వీసు చివరి మూడు సంవత్సరాలలో ఆయనకు ముట్టిన సగటు వేతనంలో 80/80 వంతులు. ఈ రెంటిలో ఏది తక్కువైతే అది ఆయనకు ఇస్తారు. కేంద్ర ప్రభుత్వంలో పనిచేస్తున్న మొత్తం ఉద్యోగుల సంఖ్య సుమారు 17 లక్షలు.

ఉక్కు ఉత్పత్తిని పెంచే అవకాశాలు

జమ్‌షెడ్‌పూర్ గోష్ఠిలో ప్రొఫెసర్ థాకర్ వివరణ

జమ్‌షెడ్‌పూర్, ఫిబ్రవరి 4

దేశంలో ముడి ఇనుము పుష్కలంగా ఉన్నప్పటికీ తలసరి వాడకం 15 పౌన్లకు మించటంలేదని వైజ్ఞానిక పారిశ్రామిక పరిశోధనల డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ ఎమ్. ఎస్. థాకర్ నేడు ఇక్కడ అన్నారు.

దేశ ఇనుము, ఉక్కు పరిశ్రమలపైన ఇక్కడ చర్చాగోష్ఠికి ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో ప్రొఫెసర్ థాకర్ పై విధంగా అన్నారు. ఇటువంటి చర్చాగోష్ఠి జరగటం ఇదే ప్రథమ పర్యాయం. అమెరికాలో వాడకం తలసరి వాడకం వెయ్యి పౌన్లనీ, బ్రిటన్‌లో వాడకం 550 పౌన్లనీ, వీటితో పోలిస్తే మనదేశంలో వాడకం ఎంత తక్కువో తెలియవచ్చగలదనీ ఆయన అన్నారు. 500 కోట్ల రూపాయల ఖర్చుతో ప్రభుత్వ రంగంలో రెండు ఉక్కు ఫ్యాక్టరీల నిర్మాణం, టాటా కంపెనీని విస్తృతం చేయటం వల్ల దేశంలో ఉక్కు ఉత్పత్తి అధికమౌతున్నదని ఆయన అన్నారు.

పరిశోధనాలయ ఉన్నతాధికారి సర్ జహాంగీర్ కూడా ఈ సందర్భంలో ప్రసంగించారు. టాటా కంపెనీ ఉత్పత్తి 20 లక్షల టన్నులకు పెరగగలదని ఆయన ఈ సందర్భంలో అన్నారు.

రైలు టిక్కెట్లపై స్టేషన్ల పేర్లు, ఛార్జీ రేట్లు

ప్రాంతీయ భాషలలోకూడా అచ్చువేయాలని యోచన

బొంబాయి, ఫిబ్రవరి 4

రైలు టిక్కెట్లపై స్టేషన్ల పేర్లు, ఛార్జీలు మూడు భాషలలో—ఇంగ్లీషు, హిందీ, ప్రాంతీయ భాష—అచ్చువేయాలన్న ఒక ప్రతిపాదన రైల్వే మంత్రిత్వశాఖ పరిశీలనలో ఉన్నట్టు తోస్తున్నది.

శాస్త్ర విజ్ఞానం అనే మహాయుధం

శాస్త్రజ్ఞులకు నెహ్రూ ఉద్బోధ

బెంగుళూరు, ఫిబ్రవరి 4

మనిషి చేతుల్లో ఉన్న శాస్త్ర విజ్ఞానం అనే "మహాయుధం" ప్రపంచ ప్రజా కోటికి అనుసంధానం చేసే పాత్ర వహించాలని ప్రధాని నెహ్రూ నేడు ఇక్కడ ఇండియన్ సైన్స్ ఇన్‌స్టిట్యూట్ స్వర్ణోత్సవ సభలో అన్నారు.

శాస్త్ర విజ్ఞానాన్ని సృష్టించే వ్యక్తి వివరికి శాస్త్రజ్ఞుడే కనుక ప్రభుత్వాలుకాదు—దాన్ని సవ్యమైన మార్గంలో నడిపించేబాధ్యత శాస్త్రజ్ఞులదే అని ఆయన అన్నారు.

న్యూయార్క్ సమీపంగా విమాన ప్రమాదం

65 మంది మరణం

న్యూయార్క్, ఫిబ్రవరి 4

న్యూయార్క్ సమీపంగా లాగార్డియా విమానాశ్రయ సమీపంలోని తూర్పునదిలో ఒక ప్రయాణికుల విమానం కూలిపోయిన ఫలితంగా 65 మంది మరణించారు.

విమాన ప్రమాదవార్త తెలియటానికి ముందు, అమెరికన్ విమానమొకటి లాగార్డా విమానాశ్రయ సమీపంలో తోవ తప్పినట్టు ఐడిల్‌వెల్డ్ కంట్రోల్ టవర్ ప్రకటించినది. ఆ తర్వాత విమానం అంతు చిక్కటం లేదని ప్రకటించబడినది. ఆస్పత్రి నుంచి అంబులెన్స్ దళ మొకటి ప్రమాద ప్రాంతానికి పంపబడినది. విమానంలో మొత్తం 67 మంది ప్రయాణికులు, ఐదుగురు పనివారు ఉన్నారట.

శ్రీ కృష్ణమీనన్‌తో హోమ్ చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

బ్రిటిష్ కామన్వెల్తు వ్యవహారాల కార్యదర్శి లార్డ్ హోమ్ నేడు రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్‌తో సంభాషణలు జరిపారు. అంతకు ముందు శ్రీ హోమ్ రాజఘాట్ వెళ్ళి గాంధీ సమాధిపై పూల మాలలు ఉంచారు. ఆయన బ్రిటిష్ హైకమిషన్ కార్యాలయాన్ని, చాణక్యపురి కార్యాలయ భవనాలని నిర్మాణానికి వారు కేటాయించబడిన ప్రదేశాన్ని కూడా ఆయన చూచారు.

ఇందిరా గాంధీకి ఢిల్లీలో ఘనస్వాగతం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నియోజక వర్గంలోని కొన్ని గ్రామాలలో పదయాత్ర ముగించుకొని కాంగ్రెస్ అధ్యక్ష పదవిని స్వీకరించాలానికి నేడిక్కడకు వచ్చిన శ్రీమతి ఇందిరా గాంధీకి ఢిల్లీ రైల్వే స్టేషన్‌వద్ద ఘనస్వాగతం లభించినది.

శ్రీమతి ఇందిరాగాంధీకి స్వాగతం ఇవ్వటానికి గాను వద్దామేనుకొన్న అనేకమంది ముస్లిం వనితలతోసహా ఢిల్లీ రైల్వేస్టేషన్‌కు వేలాది మందిప్రజలు వచ్చారు. స్థానికకాంగ్రెస్ కమిటీసభ్యుడు సేవాదళ వాలంటీర్లు శ్రీమతి ఇందిరకు వందనం సమర్పించారు.

ప్లెయిన్ ప్లాట్‌ఫారం చేరుకోగానే, "ఇందిరా గాంధీకైజై" "భారత నారీ ధన్యః" అనే నినాదాలు మిన్నుముట్టినవి.

భారత దేశంలో రసాయనిక ద్రవ్యాల ఉత్పత్తి

బరోడా, ఫిబ్రవరి 5

భారత దేశంలో రసాయనిక పరిశ్రమలో ఈనాడు యేటా 64 కోట్ల రూపాయలు విలువచేసే రసాయనిక ద్రవ్యాలు తయారు చేస్తున్నాయని, దేశం స్వతంత్రం కాకపూర్వం యేటా 8 నుంచి 10 కోట్ల విలువ చేసే రసాయనిక ద్రవ్యాలు మాత్రమే తయారు చేయబడుతూ ఉండేవని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయిషా నేడిక్కడ అన్నారు.

గుడ్డలను తెల్లజేసే ఒక ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం చేస్తున్న సందర్భంలో శ్రీ షా పై విధంగా అన్నారు.

నిమ్మాయగూడెం గ్రామం

హైదరాబాద్, ఫిబ్రవరి 4

హైదరాబాద్ జిల్లా, ఇబ్రహీంపట్నం తాలూకా ఆదిబట్ల రెవెన్యూ సర్కిల్‌లో చేరివున్న నిమ్మాయగూడెం గ్రామా

వరంగల్, ఫిబ్రవరి 2
ఈ నెల 22వ తారీఖున రాష్ట్ర) ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు కరీమాబాద్‌లో యువజన కాంగ్రెస్ వారు నిర్మించ నున్న పండిత జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహావిష్కరణ మహోత్సవంలో పాల్గొననున్నారని ఐ. యన్. టి.యు.సి. సంయుక్త కార్యదర్శి శ్రీ మాచేటి రామస్వామి నేడు పత్రికా ప్రకటన చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చిట్ టెండర్ నోటీసు

రిజిస్టరైన కంట్రాక్టర్లు, ప్రసిద్ధి వహించిన సంస్థల వద్ద నుండి సీలు వేయబడిన టెండర్లు తామీరు మిషనరీ వర్క్సు మహబూబ్‌నగర్, కోస్గిరోడ్డు మహబూబ్‌నగరము జిల్లా కోరబడుచున్నవి. టెండర్లు 17-2-59 సాయంత్రము 3-00 గంటల వరకు హైదరాబాదు ప్రధాన కార్య స్థానంగా గల మెదక్ సర్కిల్ పి.డబ్ల్యు.డి. సూపరింటెండింగ్ ఇంజనీరుగారిచే స్వీకరించబడును.

అదే రోజు సాయంత్రము 3-30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండరుదార్ల అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతించబడుదురు.

వ. నెం॥	వివరములు	
1.	కంట్రాక్టు పద్ధతి	పూర్తి కంట్రాక్టు
2.	బయానా ధనం మొత్తం	రూ॥ 4,450/-
3.	అగ్రిమెంటు బాండు వ్రాయు సమయములో చెల్లించవలసిన సెక్యూరిటీ ధరావత్తు	రూ॥ 4,450/-
4.	పని పూర్తి చేయవలసిన కాలపరిమితి	12 నెలలు

ప్లానులు, స్పెసిఫికేషన్‌లతో సహా టెండరు పత్రములు దిగువ సంతకము చేసిన అధికారి కార్యాలయంలో 28-1-59 నుండి 14-2-59 వరకు ప్రతి ఒక సెట్టుధర, అమ్మకము పన్నుతోసహా రూ॥ 25.50 రొక్కంగా చెల్లించి ఆఫీసు పనిచేయు ఏరోజునైనా ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పొందవచ్చును.

సం. మహమ్మద్ ఉస్మాన్,
సూపరింటెండింగ్ ఇంజనీరు, పి.డబ్ల్యు.డి.
మెదక్ సర్కిల్, హెడ్ క్వార్టర్స్ హైదరాబాద్.

మీ గృహాలకుగాని, ఆఫీసులకుగాని బహు శ్రేష్ఠమైన
ఉక్కు ఫర్నిచరు
ఆల్విన్
కొత్త కొత్త డిజైన్లలో మీకు నచ్చిన
టేబుల్సు, కుర్చీలు మొదలైనవి సరసమైన
ధరలకు దొరుకును
పూర్తి వివరాలకు:
హైద్రాబాద్ ఆల్విన్ మెటల్ వర్క్స్
లిమిటెడ్
సనత్‌నగర్, హైదరాబాద్-16.

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం

ఉస్మాన్‌గంజ్, హైదరాబాద్.
గురువారం 5-2-59

సన్న బియ్యం	67-0-0 74-0-0
,, ,, కొ॥	57-0-0 62-0-0
దొడ్డు బియ్యం	52-0-0 58-0-0
బియ్యం అక్కుళ్లు	53-0-0 54-4-0
19 నెం. బియ్యం	55-0-0 56-0-0
తెల్ల జొన్నలు	40-0-0 45-0-0
చట్టి ,,	37-0-0 39-0-0
పచ్చ	— 35-0-0
పసుపు	43-0-0 62-0-0
కందులు	65-12-0 76-0-0
ఎర్రకందులు చి॥	55-4-0 61-0-0
పెసలు	57-0-0 60-0-0
మినుములు	54-8-0 59-4-0
శనగలు	68-12-0 70-8-0
ఉలవలు	36-4-0 36-8-0
తెల్లము	39-0-0 51-0-0
మిర్చి	128-0-0 176-0-0
చింతపండు	78-0-0 80-0-0
,, పా॥	57-0-0 71-0-0
ఉల్లిగడ్డ	18-0-0 17-3-0
గోధుమలు	88-0-0 92-0-0
కుసుమలు	48-0-0 52-3-0
నువ్వులు	85-0-0 103-0-0
ఇలాతిపలుకు చి॥	61-8-0 62-0-0
ఇలాతిపలుకు పె॥	90-0-0 92-0-0
ఆముదాలు	62-6-0 63-10-0
పత్తిగింజలు	40-0-0 40-8-0
నూనె 12 సే॥	16-4-0 —
కందిపప్పు పె॥	80-0-0 90-0-0
కందిపప్పు చి॥	86-0-0 87-0-0
మినపపప్పు	75-0-0 78-0-0
పెసరపప్పు	87-0-0 88-0-0
శనగపప్పు	85-0-0 88-0-0
సిరశనగపప్పు	87-0-0 90-0-0
లంకపప్పు	76-0-0 77-0-0
ధనియాలు	90-0-0 105-0-0
యిలాతికాయ	62-0-0 —

వెండి, బంగారం

(దెబ్బడ భూమయ్య నారాయణ దుకాణం)

వెండి, బంగారం నగలవర్తకులు
సిద్ధిఅంబర్ బజార్, హైదరాబాద్

తేజాపు బంగారం	116-75
కిసాన్ మార్క్ బిల్లలు	117-25
వెండి తు॥ 100 కి	196-50
వెండి తు॥ 1 కి	1-97
సవరన్	74.00

కరాచీ, ఫిబ్రవరి 4
బాగ్దాద్ కూటమినుంచి విడిపోయిన పక్షంలో 50 సంవత్సరాలపాటు నిర్యుద్ధ ఒడంబడిక చేసుకోవటానికి అంగీకరిస్తామని సోవియట్ యూనియన్ చెబుచున్న ఒక ప్రతిపాదనపై ఇరాన్ ప్రభుత్వం కొందరు రష్యా ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నట్టు టెహరాన్‌నుంచి వార్తలు వినవస్తున్నవి.

ఖమ్మం కళాశాలను ప్రభుత్వ పరం చేసే సంకల్పం

కళాశాల పాలక సంఘం తీర్మానం

ఖమ్మం, ఫిబ్రవరి 4
ఎస్.ఆర్. అండ్ బి. జి. ఎస్ ఆర్. కళాశాల పేరు మార్చబడని షరతుపై సంస్థను ప్రభుత్వం పరం చేయాలని మూడు రోజుల క్రితం ఇక్కడ సమావేశమైన కళాశాల పాలక సంఘం నిశ్చయించినది.

కళాశాల సలహా సంఘంలో సగం మంది సభ్యులను ప్రధాన దాత నామినేట్ చేయటానికి అవకాశం ఉండాలని, అధ్యాపక బృందం యథాతథంగా ఉండాలని కూడా నిశ్చయించబడినది. ఇందుకు సంబంధించి శ్రీ బొమ్మకంటి సత్యనారాయణరావు ప్రతిపాదించిన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడినది.

క్యాషియర్ పరారీ?

వరంగల్, ఫిబ్రవరి 2
హన్మకొండ బజారులో సాధికోన్నత పాఠశాల క్యాషియర్ నజీర్ అహమ్మద్ కొంత డబ్బుతో పరారయ్యాడని, యితనికి హనుమకొండలో ఒక కిరాణా దుకాణం వున్నదని, దుకాణం కొరకు అవసరాలు మొదలగు వస్తువులు కూడా దాదాపు రు. 3000. తీసుకొని అహమ్మద్ పాకిస్తాన్ పరారయ్యాడని విశ్వసనీయ వర్గాల వల్ల తెలుస్తున్నది.
—స్వ.వి.

కార్మికుల సమ్మె

వరంగల్, ఫిబ్రవరి 2
స్థానిక శ్రీనివాస ప్రెస్ యజమానికి కార్మికులకు ఏర్పడిన విభేదాలలో చిలికి చిలికి గాలివానగా మారి తుదకు సమ్మె వరకు దారి తీసింది. నేడు నగరములోని ప్రెస్సు వర్కర్లంతా ప్రెస్ ముందు బైఠాయింపు సమ్మెలో ప్రశాంతంగా పాల్గొన్నారు. ప్రెస్సు యజమాని అక్టోబరు మాసంలో ప్రెస్‌ను ముసివేసారని, కార్మికులకు యివ్వవలసిన జీతము సర్వీసు యివ్వ నిరాకరించారని తెలుస్తున్నది.

సిద్ధిపేటలో అష్టావధానం

సిద్ధిపేట, ఫిబ్రవరి 4
భారతీయ రచయితల సమితి సిద్ధిపేట శాఖ అధ్వర్యమున ఇటీవల ప్లాట్ క్లబ్బు ఆవరణలో శ్రీ గాడేపల్లి కుక్కుటేశ్వరరావుచే అష్టావధానము చేయబడినది. ఈ సందర్భములో కవిసమ్మేళనంకూడా జరిగినది. ప్రభుత్వోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వై.వి. నరసింహాచార్యులు గారధ్యక్షత వహించిరి.

సాయంత్రం శ్రీరామగిరి గణేశ్వరశర్మ శారదాస్తుతితో సభ ప్రారంభ మయినది. సమితి శాఖ కార్యదర్శి శ్రీ ముదిగొండ ఈశ్వరచరణ్ సమితి నివేదిక చదివి వినిపించారు. పిమ్మట కళాశాలజంతు శాస్త్రోపన్యాసకులు శ్రీ ఆనంద రాజ వర్మ స్వీయ కవితా గానముతో కవి సమ్మేళనము ప్రారంభ మైనది. పలువురు యువక కవులు, విద్యార్థులు తమ రచనలు చదివారు. ముదిగొండ ఈశ్వరచరణ్‌కి ప్రథమ బహుమతి, జి. కిషన్‌కు ద్వితీయ బహుమతి లభించినవి. పాల్గొనిన వారందరికీ కూడా పుస్తకములు పంచిపెట్ట బడినవి.

తరువాత అవధానకళ, ఉత్పత్తి వికాసములను గూర్చి భారతీయ రచయితల సమిత ఆంధ్ర శాఖోపాధ్యక్షులు, "విద్యాభూషణ" శ్రీ పరాశరం గోపాలకృష్ణమూర్తి ఉపన్యసించారు.

"అవధానమనునది తొలుత వేదమున కువష్టంభకముగా బయలుదేరి "ఘట" "ఘన" వలె వేదమునకే పరిమితమై యుండెడిది. ఘనాపాటివలె అవధాని అనునదికూడా వేదము చదివిన వారిని తెలుపునది. అవధానము క్రమముగా సంస్కృత కవిత్వమునకు ప్రాకి తెలుగున తన సొగసులను వెలయించినది" అన్నారు శ్రీ గోపాల కృష్ణమూర్తి.

అంతరింపబోవు నవధాన కళను పునరుద్ధరించినవాడు అభినవ పండిత రాయలు మాడభూషి వెంకటాచార్యులు (1885-1895) వీరి పెంటపాడు అవధానమును జూచి స్ఫూర్తిగొనియే కవికుల గురువులగు తిరుపతి వేంకటకవులు అవధానకళను విఖ్యాత మొనర్చి నానా రాజసందర్శనము చేసి శతావధాన సామ్రాజ్య పట్టాభిషిక్తులయినారు అని శ్రీ కృష్ణమూర్తిగారు వివరించారు.

పిమ్మట శ్రీ గాడేపల్లి కుక్కుటేశ్వరరావుగారష్టావధానము నొనర్చిరి. శ్రీ పరాశరం గోపాలకృష్ణమూర్తి శ్రీ కుక్కుటేశ్వరరావును ప్రశంసిస్తూ ఆశువుగా శ్లోకములు చెప్పారు.

కరాచీ, ఫిబ్రవరి 4
ప్రత్యేక సైనిక కోర్టులు విధించిన శిక్షలను అప్పీలుతో ఏ కోర్టు కూడా సవరించటానికి వీలులేదని పాకిస్తాన్ సైనిక ప్రభుత్వం నేడు ప్రకటించినది.

'వేట' రక్షణ సంఘం

హైదరాబాద్, ఫిబ్రవరి 4
1956 జూలై 26 వ తేదీన మద్రాసులో జరిగిన ఆంధ్ర రాష్ట్ర వన్యమృగ రక్షణ సలహా సంఘం వారు ప్రయోగాత్మక చర్యగా విశాఖ జిల్లాకు ఒక మృగయా వినోదరక్షణ సంఘం ఏర్పరచాలని సూచించారు. ఈ సూచనను ప్రభుత్వం ఆమోదించి దిగువ సభ్యులతో సంఘాన్ని నియమించింది:

అధికార సభ్యులు:- 1. జిల్లా కలెక్టరు, 2. జిల్లా పోలీసు సూపరింటెండెంట్, 3. జిల్లా ఫారెస్టు ఆఫీసర్. ఈ సంఘానికి కలెక్టరు అధ్యక్షుడు, ఫారెస్టు ఆఫీసర్ కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

అనధికార సభ్యులు:- శ్రీయుతులు గుజ్జుల రామునాయుడు, ఎం.ఎల్.ఏ., పాలవలస శ్రీహరికోట తాలూకా మాచరాజు మాచిరాజు, ఎం.ఎల్.ఏ; గంగరాజు మాడగోలు, చింతపల్లి తాలూకా, జి. ఇ. డేవిడ్‌సన్, గార్డన్ వుడ్రాఫ్ కంపెనీ, విశాఖ, వి. చంద్రచూడామణి దేవ్, ఎం. ఎల్. ఎ; కురువంరాజి, పార్వతీపురం తాలూకా, ఆర్. ఎస్. ఆర్. ప్రసాదరావు, డాక్టరు, నరసాపట్నం.

జిల్లాలలో వేట క్రియను రక్షించే పర్యాట్లను గురించి చర్చించటం యీ సంఘం వారి ప్రధాన బాధ్యత. సంఘం ప్రధాన కార్యస్థానం విశాఖ పట్టణంలో ఉంటుంది.

స్థానికాభివృద్ధి పనుల కార్యక్రమం కొనసాగింపు

ప్లానింగ్ కమిషన్‌కు కేంద్ర సమాజాభివృద్ధిశాఖ సిఫార్సు

పటంచెరువు, ఫిబ్రవరి 4
వచ్చే మార్చి నెలాఖరువరకే మంజూరు చేయబడిన స్థానిక అభివృద్ధి పనుల కార్యక్రమం ముమ్ముందుకూడా కొనసాగాలని, తాము ప్లానింగ్ కమిషన్‌కు సిఫార్సు చేసినట్టు కేంద్ర సమాజాభివృద్ధిశాఖ మంత్రి నేడు ఇక్కడ వెల్లడించారు.

ప్రణాళికా కాలం ముగిసేనాటికి దేశమంతటా సమాజ వికాస కేంద్రాల స్థాపన పూర్తికాదు గనుక మరి కొంత కాలం వరకు స్థానికాభివృద్ధి పనుల కార్యక్రమం కొనసాగాలని తాము నిశ్చయించినట్టు ఆయన వెల్లడించారు. అయితే తుది నిర్ణయం గైకొనవలసినది ప్లానింగ్ కమిషన్ మాత్రమేనని ఆయన అన్నారు. దేశమంతటా సమాజ వికాస కేంద్రాల స్థాపన జరిగేవరకు స్థానిక అభివృద్ధిపనుల కార్యక్రమం కొనసాగాలనిరాష్ట్రప్రభుత్వంకూడా అభిప్రాయపడుతున్నట్టు తెలుస్తున్నది.

ముఫీదుల్ ఆమ్ హైస్కూలు విద్యార్థుల హర్తాళ్

హైదరాబాద్, ఫిబ్రవరి 4
ముఫీదుల్ ఆమ్ హైస్కూలు విద్యార్థులు ఈ రోజున స్కూలు కమిటీ అధికారుల ప్రవర్తనపట్ల నిరసనగాహర్తాళ్ చేశారు.

ఈ స్కూలుకమిటీవారు స్కూలుపేరిట ఒక సినీమాకంట్రాక్టుకు తీసుకొని బాగా డబ్బు సంపాదించారట. కాని విద్యార్థులకు మాత్రం ఎలాటిసౌకర్యం కల్పించలేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు అంతేకాక స్కూలులో లైబ్రరీ ఫీజు, గేమ్స్ ఫీజు, రేడియో ఫీజు అని డబ్బు వసూలు చేస్తున్నప్పటికీ లైబ్రరీలో విద్యార్థులు దానం చేసినది తప్ప కొత్త పుస్తకాలేమీ లేవని, గేమ్స్ సామగ్రి కడిపోయినప్పటికీ కొత్తవి తెప్పించటం లేదని, రేడియో ఉపయోగించబడటం లేదని కూడా విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఈ విషయాన్ని గురించి విచారణ చేయగా ఫీజు నిబంధనలను విద్యార్థులకు ఇబ్బంది కరంగా మార్చామని కూడా చెబుతున్నారు.

ఈ రోజున విద్యార్థుల ప్రతినిధివర్గం ఒకటి కమిటీ కార్యదర్శి వద్దకు వెళ్ళి విద్యార్థుల కోర్కెలను వారిముందుంచారట. వారు రేపు సాయంకాలానికి ఏ విషయం తేల్చి చెప్పుతామన్నారట. ఈలోగా హర్తాళ్‌ను రేపు కూడా సాగించాలని విద్యార్థులు నిర్ణయించారు.

వరంగల్‌లో తిరుగుబాటు కాంగ్రెస్ వాదుల సమావేశం

వరంగల్, ఫిబ్రవరి 2
కాంగ్రెసు తిరుగుబాటుదార్ల వర్గానికి చెందిన శాసన సభ్యులు శ్రీ టి. పాణిగ్రహాచారి, శ్రీ బేతికేశవరెడ్డి, యీ జిల్లాలోనివారి అనుయాయులైన కార్యకర్తల సమావేశాన్ని యీ నెల 12 వ తేదీన హనుమకొండలోని శ్రీ జనాసాగరం వెంకటేశ్వరరావుగారి ఇంట్లో జరుపనున్నట్లు తెలుస్తున్నది.

ఈ సమావేశంలో తాము త్వరలో నిర్మించబోయే కొత్త పార్టీ పేరు, ఆశయాలు, నియమావళి, కార్యక్రమం మొదలగునవి చర్చిస్తారని కూడా తెలియవచ్చింది.

ఆంధ్ర జనత

శనివారం, ఫిబ్రవరి 7, 1959

హైదరాబాద్ [ఎ]

405.4 మీ (740 కిలోసై)
ఉ॥ 6-30 సుప్రభాత్ (గ్రా.శ.)6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7-00 తెలుగున వార్తలు 7-15 సుస్వర శివరామ్ (విజయవాడనుండి రిలే) 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 చిన్నపిల్లల కార్యక్రమము 9-00 ప్రసార సమాప్తి. 10-25 విజయవాడ వలె.

మ॥ 12-30 వనితావాణి (స్త్రీల కార్యక్రమము) (విజయవాడనుండి రిలే) 1-00 కార్మికుల కార్యక్రమము 1-30 ఎ. ఆప్టే: భయాల్ 1-50 తెలుగున వార్తలు 2-00 వయొలిన్: నిలయవిద్వాంసుడు 2-10 ఉర్దూలో వార్తలు 2-20 బొమ్మరిల్లు (పిల్లల కార్యక్రమము) (విజయవాడనుండి రిలే) 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. 4-15 క్రికెట్ కామెంటరీ 5-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 నగరవాణి 7-00 తెలుగున వార్తలు 7-15 హాస్యనాటిక (ఉర్దూ) 7-30 గురుదేవుని విశ్వజనీనత: పూర్వ సంస్కృతి (హైదరాబాదు నుండి రిలే) 7-40 పుస్తక సమీక్ష (హిందీ) 7-50 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-00 కళలు, పంటలు, పదార్థాలు, విధానాలు (ప్రసంగం) 8-15 అంబాదాస్ ఆప్టే 8-30 రేడియో వార్తావాహిని 8-40 విశాఖ సంగీతము 8-45 సుగమ్ సంగీత్ 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము, కె.ఎస్. నారాయణస్వామి: వీణ (ఢిల్లీ నుండి రిలే) 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

బి

42.02 మీ (7140 కిలోసై)
ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 9-00 ప్రసార సమాప్తి.

(30.86 మీ (9720 కిలోసై)
మ॥ 10-25 హైదరాబాద్ ఎ వలె 12-30 హైదరాబాదు ఎ వలె 2-10 వయొలిన్: నిలయవిద్వాంసుడు 2-20 హైదరాబాద్ ఎ వలె 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. 4-15 హైదరాబాద్ ఎ వలె 5-00 ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)
సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ వలె 8-40 లలిత సంగీత్ (గ్రా.శ.) 7-50 హైదరాబాద్ ఎ వలె 8-00 సంగీత సంచిక: పురందరదాస వర్ధంతి సంచిక (విజయవాడ నుండి రిలే) 8-30 హైదరాబాద్ ఎ వలె 9-15 హాస్యవల్లరి, కాంతం జేబురుమాలు (వాక్చిత్రము) మునిమాణిక్యం నరసింహారావు 9-30 హైదరాబాద్ ఎ వలె 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)
ఉ॥ 6-30 సుప్రభోదయం 6-35 ప్రసార తరంగిణి 6-40 భక్తిరంజని: పురందరదాస కీర్తనలు 7-00 తెలుగున వార్తలు 7-15 సుస్వర శివరామ్ 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి. 10-25 వెస్ట్‌ఇండీస్, ఇండియాల మధ్య ఐదవ క్రికెట్ పోటీ రన్నింగ్ కామెంటరీ. (ఢిల్లీ నుండి రిలే)
మ॥ 12-30 వనితావాణి (స్త్రీల కార్యక్రమము) 1-00 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే) 1-30 డి. వి. పలూస్‌కర్ (గ్రా.శ.) 1-50 తెలుగున వార్తలు 2-00 క్రికెట్ కామెంటరీ 2-20 బొమ్మరిల్లు (పిల్లల కార్యక్రమము) 3-00 క్రికెట్ కామెంటరీ 3-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. 3-45 క్రికెట్ కామెంటరీ 5-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 గురుదేవుని విశ్వజనీనత: పూర్వ సంస్కృతి (హైదరాబాదు నుండి రిలే) 7-40 ఫిల్మ్ గీతాలు (గ్రా. శ) 8-00 సంగీత సంచిక: పురందరదాసవర్ధంతి సంచిక 8-30 రేడియో వార్తావాహిని 8-40 సుస్వర శివరామ్ 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 "హాస్యవల్లరి" (హైదరాబాదు నుండి రిలే) 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము; కె. ఎస్. నారాయణస్వామి: వీణ (ఢిల్లీ నుండి రిలే) 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు రాష్ట్రంలో పెట్రోలు లభించే అవకాశం

అసెంబ్లీలో మంత్రి వెల్లడి

మద్రాసు, ఫిబ్రవరి 5
దక్షిణ ఆర్కాట్, తంజావూర్, తిరుచునాపల్లి, రామనాథపురం జిల్లాలలో పెట్రోల్ లభ్యం కాగల అవకాశాలు ఉన్నట్టు నిపుణుల బృందం జరిపిన ప్రాథమిక పరిశీలనలవల్ల వెల్లడైనదని మద్రాసు పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకటరామన్ నేడు రాష్ట్ర అసెంబ్లీలో తెలియ చేశారు.

కేంద్ర సహజవాయువుల కమిషన్ ఈ విషయమై పరిశోధనలను జరుపుతున్నదని కూడా ఆయన వెల్లడించారు. ప్రస్తుతం దక్షిణ ఆర్కాట్, తిరుచునాపల్లి జిల్లాలలోని కోస్తా తీరంలో వైజ్ఞానిక పరిశోధనలు జరుగుతున్నాయనీ, నూనె లైటుపడటం ఇంకా జరగలేదనీ ఆయన ఒక ప్రశ్నకు సమాధానంలో చెప్పారు.

పాకిస్తానీల దొంగచాటు వ్యవహారం

కరీంగంజ్, ఫిబ్రవరి 4
పాకిస్తానీ సైనిక దళాల సహాయంతో కొందరు పాకిస్తానీలు భారత భూభాగంలో అదంతిల్లా వరానికి ఎదురుగా ఉన్న పథారియా కొండ ప్రాంతంలో గత వారం ప్రవేశించి చాలా వెదురు కొంగులను అపహరించుకుపోయినటులు పోలీసు వార్తలవల్ల తెలుస్తున్నది.

ఇదే ప్రాంతంనుంచి గత సంవత్సరం కూడా పాకిస్తానీలు పెద్దపెట్టున వెదురు కొంగులను ఎత్తుకు పోవటం జరిగింది.

పండిత డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

ఎప్పుడూనూ, ప్రతిరోజూను
అందంగా ఉండటానికి
RAM DRESSES
రామ్ డ్రెసెస్
ధరించండి
సుల్తాన్ బజార్, హైదరాబాద్.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ స్త్రీ జనాభ్యుదయశాఖలో ఉద్యోగాలు

ప్రకటన - సవరణ

24-1-59 తేదీగల "ఆంధ్రజనత"లో వెలువడిన పై ప్రకటనలో, దరఖాస్తులు ఈ కార్యాలయానికి చేరవలసిన తుది తేదీ 1959 ఫిబ్రవరి 2 అనికాక 1959 ఫిబ్రవరి 15 అని చదువుకోవలెను.

10-3-310 మాసాబ్‌టాంక్‌రోడ్, హైదరాబాద్-4 | స్త్రీ జనాభ్యుదయశాఖ డైరెక్టర్ (ఆంధ్రప్రదేశ్)

నేడే చూడండి! నేడే చూడండి!!
అంకుల రాట్నము వలె మినుకు మినుకు మంటూ
వినోదమును కలుగచేయు గొప్ప చిత్రం...
విజయ ప్రొడక్షన్స్ వారి హాస్యరస చిత్రం
అప్పుచేసిపప్పుకూడు

ఎస్.టి. రామారావు, సావిత్రి, జమున, జగ్గయ్య, ఎస్. వి. రంగారావు, సి. ఎస్. ఆర్, శివరావు, రేలంగి, గిరిజ, సూర్యకాంతం.
ఇ వి. సరోజ డ్యాన్సులు గేవా కలర్‌లో
దర్శకత్వం: ప్రసాద్ సంగీతం: రాజేశ్వరరావు
సాగర్ హైదరాబాద్ — అదివారం 8వ తేదీ వరకు ప్రతి రోజు 3 ఆటలు: 2-15, 6-00, 9-30.
ప్యారడైజ్ సికిందరాబాద్ — అదివారం 8వ తేదీ వరకు ప్రతి రోజు 3 ఆటలు: 2-30, 6-15, 9-45
ప్యారడైజ్‌లో మాత్రం ఎడ్వాన్స్ బుకింగ్ పగలు 10 నుంచి 1 గంట వరకు తిరిగి సాయంత్రం ఆటల సమయాలలోను ఉన్నత తరగతులకే కలదు.
మార్కండేయ — వరంగల్
(TRUPIX) —విజయరిలీజ్—

4-వ దిగ్విజయ సంయుక్త వారం!
ప్రతి శ్రీ చక్కటి సందేశాన్నిస్తున్న అద్భుతమైన పౌరాణిక చిత్రమని ప్రశంసల సందుకుంటున్నది...

నటీనటులు: కృష్ణకుమారి, అక్కినేని నాగేశ్వరరావు, రాజనాల, రమణారెడ్డి, మిక్కిలినేని, పద్మనాభం, అమ్మాజీ
(TRUPIX)
దర్శకత్వం చంద్రమోహన్
సంగీతం ఘంటసాల
రాజేశ్వర్ సికిందరాబాద్
కమల్ హైదరాబాద్
ఆటల సమయాలు: 3, 6-15, 9-30
—మహేశ్వరీ పిక్చర్స్ రిలీజ్—

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చిట్ టెండరు నోటీసు

ఈ దిగువ కట్టడపు పనులు చేయుటకై రిజిస్టరైన కంట్రాక్టర్ల, ప్రసిద్ధి వహించిన సంస్థల వద్ద నుండి సీలు వేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ప్రతిదానికి నియమితమైన తేదీలో సాయంత్రము 3 గంటల వరకు హైదరాబాదు ప్రధాన కార్యస్థానంగా గల మెదకు సర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరు గారిచే స్వీకరించ బడును.

అదే రోజు సాయంత్రము 3-30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండరుదార్ల అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతింప బడుదురు.

నెం.	పని పేర్లు	కంట్రాక్టు పద్ధతి	బయానా ధనం మొత్తం	అగ్రిమెంటు బాండు వ్రాయు సమయములో చెల్లించ వలసిన సెక్యూరిటీ ధరావత్తు	పని పూర్తి చేయ వలసిన కాల పరిమితి	టెండరు పత్రముల ధర, అమ్మకపు పన్నుతో సహా	టెండరు స్వీకరించు తేదీ	టెండరు అమ్మకపు తేదీ
1.	మెదకు జిల్లాలో హైదరాబాదు నాందేడు అకోలా రోడ్ మీద 36/0 మైలు నుండి 37/0 మరియు 37/2 మైలు నుండి 89/0 వరకు బ్లాక్ టాపింగ్ మీద సీలు కోటింగ్ పనులు.	పూర్తి కంట్రాక్టు	రూ. 2,867.00	రూ. 2,867.00	12 నెలలు	రూ. 11.22	5-3-1959	23-2-1959 నుండి 3-3-59 వరకు
2.	మెదకు జిల్లాలలో హైదరాబాదు చాందా రోడ్ మీద 28/5 మైలు నుండి 78/0 వరకు బ్లాక్ టాపింగ్ మీద సీలు కోటింగ్ పనులు.	పూర్తి కంట్రాక్టు	రూ. 2,755.00	రూ. 2,755.00	12 నెలలు	రూ. 11.22	5-3-1959	23-2-1959 నుండి 3-3-59 వరకు
3.	మెదకు జిల్లాలో హైదరాబాదు నర్సాపూరు మెదకు రోడ్ మీద 12/0 మైలు నుండి 51/3-75 ఫీట్ల వరకు బ్లాక్ టాపింగ్ మీద సీలు కోటింగ్ పనులు.	పూర్తి కంట్రాక్టు	రూ. 2,165.00	రూ. 2,165.00	12 నెలలు	రూ. 10.20	5-3-1959	23-2-1959 నుండి 3-3-59 వరకు
4.	నిజామాబాదు జిల్లా లో హైదరాబాదు నాందేడు అకోలా రోడ్ మీద 89/0 మైలు నుండి 117/0 వరకు బ్లాక్ టాపింగ్ మీద సీలు కోటింగ్ పనులు.	పూర్తి కంట్రాక్టు	రూ. 1,370.00	రూ. 1,370.00	12 నెలలు	రూ. 10.20	5-3-1959	23-2-1959 నుండి 3-3-59 వరకు

ప్లానులు, స్పెసిఫికేషన్‌లతో సహా టెండరు పత్రములు, దిగువ సంతకముచేసిన అధికారి కార్యాలయం నుండి అమ్మకము పన్నుతో సహా రొక్కంగా చెల్లించి పై వ్రాయబడిన తేదీలలో ఆఫీసు పనిచేయు ఏ రోజునైనా ఉదయం 11 గంటల నుండి సాయంత్రము 5 గంటల వరకు పొందవచ్చును.

మహమ్మద్ ఉస్మాన్
సూపరింటెండింగ్ ఇంజనీరు పి. డబ్ల్యు. డి. మెదకు సర్కిల్,
హెడ్ క్వార్టర్స్ హైదరాబాదు.

ఆంధ్ర ప్రదేశ్ ద్వితీయ వైద్య మహా సభ

హనుమకొండలో ఫిబ్రవరి 22వ తేదీన ప్రారంభం

వరంగల్, ఫిబ్రవరి 5

హనుమకొండ పోలీసు గ్రౌండ్సులో ఫిబ్రవరి 22వ తేదీన జరుగనున్న ఆంధ్ర ప్రదేశ్ ద్వితీయ వైద్య మహా సభను ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ప్రారంభిస్తారు.

డాక్టర్ కె. రంగాచార్యులుగారు పై సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

శాస్త్ర విజ్ఞానానికి సంబంధించిన సమావేశాన్ని వైద్యశాఖ డైరెక్టర్ మేజర్ కె.ఎస్. రావుగారు ప్రారంభిస్తారు.

ఫిబ్రవరి 21వ తేదీ సాయంత్రం 4-30లకు రాష్ట్రీయ మండలి సమావేశం ఎం.జి.ఎం. హాస్పిటల్‌లో జరుగుతుంది.

పై సమావేశ సందర్భంలో ఒక వైద్య ప్రదర్శనం కూడా ఏర్పాటు చేయబడుతుంది.

ఫిబ్రవరి 22వ తేదీ రాత్రి బాలబాలికలు కాళిదాసుని రచన అయిన "శకుంతల" నాటకాన్ని ప్రదర్శిస్తారు.

సమావేశం మొదటి రోజున విజయవాడ సౌత్ ఇండియా రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వారువిందును ఏర్పాటుచేస్తారు.

నోటీసు

మా వద్ద "సేల్సుమన్" గా పని చేస్తూ వచ్చిన శ్రీ మహమ్మద్ అబ్దుల్ వాహబ్ 1959 ఫిబ్రవరి 4వ తేదీనుంచి పనిలోనుంచి తొలగించబడినాడు. అతని ద్వారా ఎవరైనా మాతో వ్యాపారం గాని, డబ్బు వ్యవహారాలను గాని జరిపితే, వాటికి వారే బాధ్యులు కాగలరు.

మోరినా ట్రేడర్సు,
15-1-558 సిద్ధిఅంబర్ బజార్,
హైదరాబాద్ (ఆంధ్ర ప్రదేశ్)

గృహశాస్త్రసమస్యలపై చర్చ

న్యూఢిల్లీలో ప్రముఖుల సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5

గృహశాస్త్రాభివృద్ధికిసంబంధించినసమస్యల చర్చలు జరిపే నిమిత్తం రెండు రోజులపాటు సమావేశం కావటానికి గాను దేశం నలుమూలల నుంచి గృహశాస్త్ర వేత్తలు పెక్కుమంది నేడు ఇక్కడకు వచ్చారు. వీరిలో అధిక సంఖ్యాకులు మహిళలు.

ఈ సమావేశాన్ని గృహశాస్త్ర విద్యా వ్యాప్తికి ఒక పథకాన్ని రూపొందించిన కేంద్ర విద్యాశాఖ, ఈ పథకానికి ఆర్థిక సహాయం చేస్తున్న అమెరికా సాంకేతిక సహాయ సంస్థ ఏర్పాటు చేశాయి.

కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ కె. జి. సాయిదేన్ సమావేశాన్ని ప్రారంభించారు. సుఖ ప్రదమైన జీవన విధానానికి తోడ్పడినప్పుడే గృహశాస్త్రం సార్థకం కాగలదని ఆయన తన ప్రారంభోపన్యాసంలో అన్నారు.

—

పోలవరం తాలూకా మహాజన సభ

కొవ్వూరు, ఫిబ్రవరి 4

పశ్చిమగోదావరి జిల్లా పోలవరం తాలూకా మహాజన సభ ఈ నెల 11వ తేదీన బుధవారం కోండ్రుకోటలో (గిరిజన గ్రామం) జరుగుతుంది. ఈ సమావేశంలో (1) 1959-60 సంవత్సరం బడ్జెటు సమావేశంలో చెప్పవలసిన విషయములు (2) ఈ సంవత్సరంలో ప్రజల అవసరములు తెలుసుకొని చేయవలసిన కార్యక్రమం గురించి చర్చిస్తారు.

కార్పొరేషన్ బడ్జెట్‌పై చర్చ

(1వ పేజీ తరువాయి)

యాన్ని రాబట్టాలంటే, ప్రజలకి ఎక్కువ సౌకర్యాలను సమకూర్చాలని శ్రీ నరసింహాచార్యులు అన్నారు ఈ విధంగా జరిగినప్పుడే పన్నులు చెల్లించటానికి ప్రజలు ముందుకు వస్తారు. కొత్త పట్టణంతో సరిసమానంగా పాత పట్టణాన్ని అభివృద్ధి చేయవలసి ఉన్నదని ఆయన అన్నారు. ఆస్తి పన్ను క్రింద నిజాం ప్రస్తుతం అమూంబాపతు 40,000 రూపాయలు చెల్లిస్తున్నారు. అయితే, నిజాం ఆస్థిలో చాలా భాగం అమ్మివేయబడినది. అందుచేత, దానిపై మామూలు రేట్ల ప్రకారం పన్ను వసూలు చెయ్యాలని ఆయన అన్నారు. మాంసం దుకాణాలలో గొర్రెల తనిఖీకి గాను ప్రభుత్వానికి కార్పొరేషన్ 20,000 రూపాయలు చెల్లిస్తున్నది. కార్పొరేషన్ స్వయంగా ఈపని చేసినట్లయితే,20,000రూపాయలు ఆదా చేయవచ్చునని శ్రీ నరసింహాచార్యులుగారు సూచించారు.

బడ్జెట్ మొత్తం కార్పొరేషన్ అంతటికి సంబంధించినదని ప్రతి పక్ష నాయకుడు శ్రీ మనోహర్ రాజ్ సాక్సేనా అన్నారు. ఆయన స్థాయి సంఘ సభ్యులను అభినందించారు.

అదనపు ఆదాయాన్ని తెచ్చిపెట్టే టటువంటి వాటర్ వర్క్సు మున్నగు శాఖల బదిలీ విషయంలో కార్పొరేషన్ దృఢమైన వైఖరిని అనుసరించాలని శ్రీ మనోహర్ రాజ్ సాక్సేనా అన్నారు. కొత్త పన్నుల అవసరం లేకుండా నికరాదాయం వచ్చే మార్గాలను అన్వేషించాలని, మా స్కూళ్లు, దుకాణాలు, గృహాలు మున్నగువాటిని నిర్మించటంద్వారా దీనిని సాధించవచ్చునని శ్రీ సాక్సేనా అన్నారు.

కొత్త పన్నులను విధించరాదని శ్రీ రామ్‌రావుడోకే అన్నారు.

—

ఈతలో పోటీలు మే నెలలో జరుగుతాయట

హైదరాబాద్, ఫిబ్రవరి 4

ఈ సంవత్సరంలో ఉత్తమ ఈతగానిని నిర్ణయించే నిమిత్తం హైదరాబాద్ స్విమ్మింగ్ అసోసియేషన్ వారు మే నెలలో పోటీలు జరపటానికి నిశ్చయించుకున్నారని అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎస్.ఎమ్. జిలాని నేడు వెల్లడి చేశారు.

మార్చిలో జరిగే అసోసియేషన్ ద్వాదశ వార్షికోత్సవ సమావేశ సందర్భంలో పై పోటీలు ఏర్పాటు చేయబడతాయి.

—

చిత్రపటావిష్కరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 5

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌హాల్‌లో స్థానిక స్వపరిపాలనా మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు యీరోజున మాజీ మేయర్లు శ్రీ బి.కిషన్‌లాల్, షహబుద్దీన్‌గార్ల చిత్రపటాలను ఆవిష్కరించారు.

అర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిగారు కార్పొరేషన్ ఉద్యోగులకు బహుమతులు పంచిపెట్టారు. విందు, వినోద కార్యక్రమాలతోపాటు యీ సందర్భంలో కవిసమ్మేళనం కూడా జరిగినది.

—

సికింద్రాబాద్ కార్పొరేషన్ సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 5

సికింద్రాబాద్ కార్పొరేషన్ సమావేశం ఫిబ్రవరి 6వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు కార్పొరేషన్ హాలులో జరుగుతుంది. గత సమావేశంలో మిగిలి పోయిన చర్చనీయాంశాలు పరిశీలనకువస్తాయి.

7వ తేదీ మధ్యాహ్నం 4 గంటలకు జరిగే సమావేశంలో 1959-60 సంవత్సరానికి కార్పొరేషన్ బడ్జెటు పరిశీలించబడుతుంది.

—

అసిస్టెంటు ఉద్యోగాలకు షెడ్యూల్డు జాతి అభ్యర్థులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 1959 ఏప్రిల్‌లో జరిపేఅసిస్టెంట్స్ గ్రేడు (షెడ్యూల్డు జాతి అభ్యర్థులకు) పరీక్షా ఫలితాలను బట్టి యిదివరకే ప్రకటించినట్లు కేంద్ర సెక్రటేరియట్ సర్వీసులో నాల్గవ గ్రేడు అసిస్టెంటు ఉద్యోగాల ఖాళీలనే గాక, రైల్వే బోర్డు సెక్రటేరియట్ సర్వీసులో నాల్గవ గ్రేడు (అసిస్టెంట్ల) ఉద్యోగాల ఖాళీలను కూడా భర్తీ చేయడమౌతుందని యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ కార్యాలయం ఒక పత్రికా ప్రకటన చేసింది.

అదనంగా ఆ ప్రకటనలో యింకా ఇలావుంది:-

"అదనంగా మరో ఎనిమిది ఖాళీలుంటాయని అనుకుంటున్నారు. కాని, యీ సంఖ్య మారవచ్చు.

"ఈ పరీక్షకు అభ్యర్థులు దరఖాస్తులు పంపుకునేందుకు ఆఖరు తేదీ యిదివరకు ప్రకటించినట్లు 1959 జనవరి 24 కాక, 1959 ఫిబ్రవరి 14. విదేశాల నుంచి దరఖాస్తులు పంపుకునేవారికి గడువు 1959 ఫిబ్రవరి 7 కాక, 1959 ఫిబ్రవరి 28"

కరాచీ సంపాదకుల శిక్షరద్దు

పరువునష్టం దావాలో క్షమార్పణ చెప్పుకోవడం ఫలితంగా

లాహోర్, ఫిబ్రవరి 4

"క్రైమ్స్ ఆఫ్ కరాచీ" పత్రిక ప్రధాన సంపాదకుడు శ్రీ జడ్. ఎ. సులేరి, సంపాదకుడు శ్రీ ఉరుర్ కురేషి గార్లపై మాజీ పశ్చిమ పాకిస్తాన్ గవర్నర్ శ్రీ ఎమ్. ఎ. గుర్మానీ పశ్చిమ పాకిస్తాన్ హైకోర్టులో వేసిన పరువునష్టం దావాకు సంబంధించి ఇరువక్షాల వారు రాజీ పడ్డారు.

పత్రిక సంపాదకులు శ్రీ గుర్మానీకి క్షమార్పణ చెప్పుకుని క్షమార్పణ పత్రాన్ని తమ పత్రికలో ప్రముఖంగా ప్రకటిస్తారు.

భవాల్పూరును భారత దేశానికి అప్పగించ గలనని అప్పుడు భవాల్పూరు ప్రధాన మంత్రిగా ఉన్న శ్రీ గుర్మానీ 1947 వ సంవత్సరం ఆగస్టు నెలలో ఇండియా ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు వ్రాసినట్టు ఆరోపించబడిన ఒక లేఖ ఫొటో ప్రతిని "క్రైమ్స్ ఆఫ్ కరాచీ" పత్రిక ప్రకటించినందుకు పరువునష్టం దావా వేయబడినది. "క్రైమ్స్ ఆఫ్ కరాచీ" పత్రిక విలేఖరికి పాకిస్తాన్ ప్రభుత్వ సమాచార శాఖ లేఖ ప్రతిని అంద జేసినదని విచారణ సమయంలో ముద్దాయిలు వెల్లడించారు. విచారణ జరిపిన పశ్చిమ పాకిస్తాన్ హైకోర్టు డివిజన్ బెంచ్ ముద్దాయిలు నేరస్థులని నిర్ణయించి చెరి రెండేండ్ల కఠిన శిక్ష విధించినది. డివిజన్ బెంచ్ తీర్పుపై ముద్దాయిలు అప్పీలు చేసుకున్నారు. అప్పీలు ఇంకా పరిష్కారం కాలేదు. అయితే ఇరువక్షాలవారు రాజీ పడి కేసును పరిష్కరించు కున్నారు.

శ్రీ ఫిరోజ్‌ఖాన్ నూన్ హామీ నిపురస్కరించుకుని, ఆయన సలహాతో తప్పుదోవనపడి లేఖఫొటో ప్రతిని ప్రచురించామని ముద్దాయిలు తమ క్షమార్పణ పత్రంలో పేర్కొన్నారు. విచారణ సందర్భంలో తాము ప్రదర్శించిన సాక్ష్యం ఆధారాలు కూడా శ్రీ నూన్ సహాయంతో పొందినవేనని ముద్దాయిలు పేర్కొన్నారు. ముద్దాయిలు సమర్పించిన క్షమార్పణ పత్రం దృష్ట్యా కేసు ముగిసినట్టు ప్రకటించాలని శ్రీ గుర్మానీ కోర్టును అర్థించారు. రాజీ జరిగినదిగనుక కోర్టు ముద్దాయిలను విడుదల చేసినది.

—

రంగా ప్రభృతులకు అల్లూరి ప్రశంసన

(1వ పేజీ తరువాయి)

ఇక మీదట ప్రభుత్వ బంజరుభూములను వ్యక్తులకు కేటాయించటం జరగదని, వాటిని గ్రామపంచాయితీలకు ఇవ్వటం జరుగుతుందని ఆయన అన్నారు. ఒకే వ్యక్తి వేలాది ఎకరాల భూమికి యజమానిఅయి కూర్చుండటం మూలాన అధికోత్పత్తి సాధ్యంకాదు గనుగ అలాటి వారిని అలాగే ఉండనివ్వటం బుద్ధిమంతుల లక్షణం కాదని, అందుకే అధికోత్పత్తిని ప్రోత్సహించే ఉద్దేశంతో గరిష్ఠ పరిమితిని నిర్ణయించటం జరుగుతున్నదని ఆయన అన్నారు.

భారత దేశంలో సహకార వ్యవసాయం పై వివిధ ప్రదేశాలలో జరిపిన ప్రయోగాలన్నీ విఫలమైనాయని మున్షీ అన్న విషయం దృష్టికి తేగా శ్రీ అల్లూరి దానికి కారణం సహకార పద్ధతి చెడ్డది కావటం కాదని అన్నారు. సహకార సంస్థలలో అక్కడక్కడ లోపాలుంటే ఉండవచ్చు. ఆ లోపాలను సవరించటానికి, సహకార సంస్థలు సమర్థవంతంగా పనిచేయటానికి వీలుగా శాసనాలు సిద్ధపరచాలని రాష్ట్ర ప్రభుత్వాలు కోరబడినవి. "మద్య నిషేధం ఉంది. దానిని అమలు జరపటంలో లోపాలున్నాయి గనక మద్య నిషేధం మంచిది కాదని అనగలమా?"

గరిష్ఠపరిమితి నిర్ణయంగురించి స్థూల స్వరూపాన్ని మాత్రమే కాంగ్రెస్ తీర్మానం సూచించినదని, పరిమితి ఎంత ఉండాలి మొదలగు వివరాలన్నీ రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించుకోవలసినవని ఆయన అన్నారు. ప్రతి రాష్ట్ర ప్రభుత్వమే తాను సిద్ధపరచిన బిల్లును అధి స్థానవర్గానికి, కేంద్ర పార్లమెంటరీ బోర్డుకు పంపి అనుమతిని పొందుతుందని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ కమతాల బిల్లు గురించి ప్రశ్నించగా ఆ బిలు ఇప్పుడు సెలెక్ట్ కమిటీ పరిశీలనలో ఉన్నదిగనక దానిపై ఎలాటి వ్యాఖ్యానము చేయనని ఆయన అన్నారు.

—

పి.యస్.పి. కార్యవర్గ ప్రత్యేక సమావేశం

ఫిబ్రవరి 12, 13 తేదీలలో

సికిందరాబాదు, ఫిబ్రవరి 5

ప్రజా సోషలిస్టు పార్టీ కార్యవర్గ ప్రత్యేక సమావేశం ఫిబ్రవరి 12, 13 తేదీలలో సికిందరాబాదులో జరుగుతుంది.

సోషలిస్టు ఐక్యతను గురించి, కాంగ్రెసు పార్టీలోని విభేదాలవల్ల సంభవించిన పరిస్థితిని గురించి కూడా పై సమావేశం చర్చిస్తుందని తెలుస్తున్నది.

కార్మికులకు గ్రాట్యుటీ సౌకర్యం

సలహా సంఘ సిఫార్సు

హైదరాబాద్, ఫిబ్రవరి 4

50 మంది కార్మికులకు పైగా గల పారిశ్రామిక సంస్థలు గ్రాట్యుటీ సౌకర్యాలను కలుగజేయాలనీ, పారిశ్రామికోద్యోగ (స్టాండింగ్ ఆర్డర్స్) చట్టాన్ని వర్తింపజేయాలనీ రాష్ట్ర కార్మిక సలహా సంఘం ప్రభుత్వానికి సిఫార్సు చేసినది.

సలహా సంఘం నేడు రెండవ సమావేశం జరిపినపుడు పై సిఫార్సు చేయబడినది. రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు కూడా సమావేశంలో పాల్గొన్నారు. పారిశ్రామిక కార్మికులకు గ్రాట్యుటీ సౌకర్యాలు కలుగజేయాలని ఐ.ఎన్.టి.యు.సి. హైదరాబాద్ శాఖ అధ్యక్షుడు శ్రీ జి. సంజీవరెడ్డి చేసిన సూచనను పరిశీలించటానికి సమావేశం అంగీకరించినది. పారిశ్రామికోద్యోగ చట్టం ప్రకారం ప్రస్తుతం నూరుమందికి పైగా పని చేస్తున్న సంస్థలు మాత్రమే కార్మికులకు గ్రాట్యుటీ సౌకర్యాలు కలుగజేస్తున్నవి. నూరు మందికి బదులు 50 మందికి పైగా పని చేస్తున్న సంస్థలు గ్రాట్యుటీ సౌకర్యాలను కలుగజేయాలని సంఘం ప్రభుత్వానికి సిఫార్సుచేసినది.

పారిశ్రామిక కార్మికుడు సస్పెండ్ చేయబడినపుడు సస్పెన్షన్ కాలాన్ని పరిమితం చేయాలనీ, సస్పెండ్ చేయబడినంత కాలం కొంత భత్యం ఇవ్వాలనీ చేయబడిన మరొక సూచనను కూడా సంఘం ఆమోదించినది.

—

ఆంధ్రా నాటక కళాపరిషత్తు సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 4

నాటక కళోద్ధరణకు గాను ప్రభుత్వమే దానిని పోషించాలని బొంబాయి నాట్య ఎకాడమీ ప్రిన్సిపాల్ శ్రీ హెర్వర్డ్ మార్షల్ నేడు ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర నాటక కళా పరిషత్ నాలుగు రోజుల ప్రత్యేక సమావేశాలకు ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో శ్రీ మార్షల్ పై విధంగా విజ్ఞప్తి చేశారు. నాటక రంగం ప్రభుత్వానికొక శక్తివంతమైన సాధనంగా ఉపయోగపడగలదనీ, బ్రిటన్‌లో కూడా గత సంవత్సరం నుంచి నాటక రంగాన్ని ఉద్ధరించటానికి ప్రభుత్వం పూనుకొన్నదనీ ఆయన అన్నారు. సంగీత, నాట్య, సాహిత్యాలకు నాటకరంగం రంగస్థలమనీ, విజ్ఞాన వ్యాప్తికి, వినోదం కలిగించటానికి ఇది వినియోగ పడగలదనీ ఆయన అన్నారు. నాటక రంగంపట్ల కొన్ని మూఢాభిప్రాయాలున్నాయనీ, వీటిని వీలైనంత త్వరలో నిర్మూలించటం అవసరమనీ ఆయన అన్నారు.

నాటకరంగానికి ప్రాణప్రదమైన ప్రాచీన నాట్య శాస్త్రాధ్యయనం జరగాలనీ, ప్రాచీన నాటకాలు విస్మరించబడటం శోచనీయమనీ ఆయనఅన్నారు.

సమావేశానికి రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు.

నాటక కళకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇతోధిక ప్రోత్సాహం ఇవ్వాలని శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు అన్నారు. సినిమా అభివృద్ధి చెందిన తర్వాత నాటక కళ క్షీణించినదనటం అసమంజసమని ఆయన అన్నారు.

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి స్వాగతోపన్యాసమిచ్చారు. నాటక కళోద్ధరణలో పరిషత్ దేశ వ్యాప్తిఖ్యాతి నార్జించినదని ఆయన శ్లాఘించారు.

నేపాల్‌లో శివరాత్రి యాత్రీకులకు సౌకర్యాలు

ఈ సంవత్సరం జరుగవని ప్రభుత్వ ప్రకటన

ఖాట్మాండు, ఫిబ్రవరి 4

త్వరలో సాధారణ ఎన్నికలు జరుగనుండటం వల్ల, ఈ సంవత్సరం శివరాత్రికి అక్కడకు వచ్చే యాత్రీకులకు కావలసిన సౌకర్యాల నేర్పాటు చేయటానికి వీలుండదని నేపాల్ ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

శివరాత్రి పర్వదినం నాడు నేపాల్‌లోని పశుపతి నాథుని దర్శనార్థం ప్రతి సంవత్సరం ఇండియా నుంచి వేలాది ప్రజలు వెడుతూ ఉంటారు.

—

శ్రీ డి. సంజీవయ్య

హైదరాబాద్, ఫిబ్రవరి 5

స్థానిక పరిపాలనాశాఖ మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు ఫిబ్రవరి 9 వ తేదీన విజయవాడకు వెళ్లి, అక్కడి నుంచి నెల్లూరు వెడతారు. తిరిగి వారు 13 వ తేదీన హైదరాబాద్ చేరుకుంటారు.

Printed and Published by Srimati Sita Yudhvir at 'Vir Milap Press' Mukarramjahi Road Hyderabad,
Editor: K.S. Subrahmanyam

పి. వి. జి. రాజు ప్రభృతుల బహిష్కరణ

ముగ్గురు సోషలిస్టు నాయకుల విమర్శ

లక్నో, ఫిబ్రవరి 4

ఉత్తర ప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ శ్రీ రామ్‌నారాయణ్ త్రిపాఠి (సోషలిస్టు), రాష్ట్ర సోషలిస్టు పార్టీ మాజీ అధ్యక్షుడు శ్రీ రామ్‌చంద్ర, కార్యదర్శి శ్రీ ఎస్. కరుణేశ్ నేడొక సంయుక్త ప్రకటనలో పార్లమెంటు సభ్యులు శ్రీ పి.వి.జి. రాజుగారితో సహా ఆర్గురు సోషలిస్టు సభ్యులను పార్టీనుంచి బహిష్కరించటం ఆశ్చర్యకరంగా ఉన్నదని అన్నారు.

సోషలిస్టుపార్టీ నియమావళి సభ్యులందరికీ భావప్రకటనా స్వాతంత్ర్యాన్ని, తమ భావాలను వ్యక్తిగతంగాను, సామూహికంగాను ప్రచారం చేసుకునే అధికారాన్నిస్తున్నదని, అలాంటప్పుడు శ్రీ రాజు ప్రభృతుల చర్యలు క్రమశిక్షణకు విరుద్ధమేలాగైనా యో అర్థంకావటం లేదని వారు అన్నారు.

పి.ఎస్.పి. తో ఏకీకరణ చర్చలు సాగించటం క్రమశిక్షణను ఉల్లంఘించటమని అనుకున్నట్టయితే డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా కూడా డిసెంబర్ నెలాఖరు వరకు అందుకు సంసిద్ధతను ప్రకటిస్తూనే ఉన్నారు గనక, ఆయనను కూడా పార్టీలో నుంచి బహిష్కరించవలసింది అని కూడా వారు అన్నారు.

రానున్న జాతీయ మహాసభకు వచ్చే ప్రతినిధులను బెదిరించటానికే ఈ చర్య గైకొన బడినదని అంటూ అంతరంగిక ప్రజా స్వామ్యాన్ని కోరేవారికి ఇదొక సవాలని వారు అన్నారు.

—

ఆఫ్ఘన్ ప్రధానికి స్వాగతం

(1 వ పేజీ తరువాయి)

ఇండియా, అఫ్ఘన్ దేశాల స్నేహాన్ని ఆయనప్రశంసించారు. సంవత్సరం క్రితం శ్రీ సాదీవు ఇక్కడకు వచ్చిన సందర్భాన్ని ప్రస్తావించి శ్రీ నెహ్రూ ఇలా అన్నారు:

"ఈనాడు మీరు జరుపనున్న పర్యటన వెనుకటి పర్యటనను కొనసాగించటమే కాగలదు. మీ రాక వల్ల ఉభయదేశాల స్నేహసంబంధం మరింత దృఢ తరం కాగలదు. మనం పూర్వ స్నేహితులం. న దేశాల మైత్రికి వేల సంవత్సరాలచరిత్రఉన్నది. భారతదేశం స్వాతంత్ర్యం సముపార్జించుకున్న తర్వాత మన మైత్రి బంధం మరింత సన్నిహితమైనది. మా దేశంలో జరుగుతున్న దేమిటో మీరు చూస్తారు. మీ దేశంలో విశేషాలను మాకు వివరిస్తారు. మనం పరస్పరం గౌరవించుకుంటాం."

ప్రధాని శ్రీ నెహ్రూ స్వాగతోపన్యాసానికి సర్దార్ దావుద్ తన సమాధానంలో కృతజ్ఞత వెల్లడించారు. అఫ్ఘనిస్తాన్, భారతదేశాల మైత్రికిది నిదర్శనమని ఆయన అన్నారు. తన సుహృద్భావ పర్యటనవల్ల ఉభయదేశాలు మరింత సన్నిహితం కాగలవని ఆయన అన్నారు.

సర్దార్ దావుద్ వెంట అఫ్ఘన్ వారి శ్రమల మంత్రి శ్రీ యూసఫ్, ప్లానింగ్ మంత్రి శ్రీ అబ్దుల్ హాయ్ అజీజ్‌గార్లు కూడా వచ్చారు.

నెహ్రూతో సంభాషణలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5

అఫ్ఘన్ ప్రధాని సర్దార్ అహమ్మద్ దావుద్ నేటి మధ్యాహ్నం ప్రధాని నెహ్రూను కలుసుకొని ఆయనతో గంటసేపు సంభాషణలు జరిపారు. అంతర్జాతీయ పరిణామాలు ప్రత్యేకించి ఇరుగు పొరుగు దేశాలలో జరిగిన వాటినిగూర్చి ఉభయ ప్రధానులు చర్చలు జరిపినట్టు తెలుస్తున్నది.

—

ఎడింబరో డ్యూక్ ఢాకా చేరిక

ఢాకా, ఫిబ్రవరి 4

ఢాకాలో ఒకరోజు గడపటానికి గాను ఎడింబరో డ్యూక్ నేడిక్కడికి వచ్చారు. రేపు ఉదయం ఆయన ఇక్కడినుంచికరాచీ బయల్దేరివెడతారు.

మదీనా హోటల్లో దుస్సంఘటన

నీటికుండీ బ్రద్దలైబరని మృతి

హైదరాబాద్, ఫిబ్రవరి 5

చార్‌మినార్ ప్రాంతంలో ఉన్న మదీనా హోటల్‌లో నేటి సాయంత్రం మొదటి అంతస్తులోని నీటికుండీ బ్రద్దలై దాని తాలూకు గోడ క్రింద విరిగి పడిన ఫలితంగా ఒక వ్యక్తి చనిపోయాడు. నలుగురు గాయపడ్డారు. నీటికుండీ గోడ హోటల్ దిగువభాగంలో ఉన్న "బేకరీ"పై (రేకుల షెడ్డు) కూలి పడిందట. ఆ సమయంలో అక్కడ లోపల ఐదుగురు మనుష్యులు రొట్టెలు తయారుచేస్తున్నారు. గాయపడ్డవారిని వెంటనే హాస్పటల్‌లో జేర్చారు.

—

ముఖ్య సవరణ

నిన్నటి ఆంధ్రజనతలో శ్రీ సుందరయ్య రాజీనామా వార్తపై శ్రీ రావి నారాయణరెడ్డిగారి ప్రకటనకు సంబంధించిన వార్తలో పొరపాటున ఒక అచ్చుతప్పు దొర్లినది. వేతనాల కమిటీ రిపోర్టుపై భిన్నాభిప్రాయాన్ని ప్రకటించికూడా శ్రీ సుందరయ్య సంతకం చేసారని వార్తలో ఉన్నది. శ్రీ సుందరయ్య భిన్నాభిప్రాయాన్ని వెల్లడించకుండా రిపోర్టుపై సంతకం చేశారన్న విషయం పాఠకులకు విదితమే.

వాషింగ్‌టన్, ఫిబ్రవరి 5
ఒక కోటి డాలర్ల విలువ చేసే వి
యుద్ధ పరికరాలను కొనటానికి సు
ధాంచి ఇండోనేషియా చేసు కొ
అభ్యర్థనను అమెరికా పరిశీలిస్తున్న
నేపథ్యంలో అక్కడ రాయబార వర్గాల ద్వా
తెలియ వచ్చినది.

నేడు గం॥ 3-30,6-30,9-30లకు

మీరు ఇంత వరకు చూడని గొప్ప పౌరాణిక చిత్రం.....

భాగ్యవాన్ చిత్ర వారి

గౌరీ శంకర్

(హిందీ)

నటీనటులు: త్రిలోక్‌కపూర్, సులోచన, జీవన్ వగైరా,

కథ, పాటలు: పండిత్ ముఖ్‌రాం శర్మ

ప్రభాత్ అలంకార్
హైదరాబాద్ సికిందరాబాద్

లక్ష్మి
వరంగల్

(Bahar)

చూడండి! మళ్లీ, మళ్లీ చూడండి!

మీ అభిమాన

పృథ్వీరాజ్ కపూర్‌ను

వారి పృథ్వీ థియేటర్స్ ట్రూప్‌తో

చిత్ర టాకీస్-సికిందరాబాద్

నేడు రాత్రి 9 గంటలకు

"పఠాన్"తో ప్రారంభం

"పైసా"	"ఆహుతి"	"ఘద్దార్"
7-2-59	8-2-59	9-2-59

ప్రతి రోజు రాత్రి 9 గంటలకు ఒక్క ఆట మాత్రమే

రేట్లు రు: 10. 5. 3. 2. 1

(Kamal)

త్వరలో వస్తూంది!

జెమినీ వారి గొప్ప

తెలుగు చిత్రం

విజయకోట వీరుడు

ప్రభాత్ హైదరాబాద్ చిత్ర సికిందరాబాద్

లక్ష్మి
వరంగల్

(BAHAR)

నమ్మకంలోని శోభతోను, భక్తితోను కూడిన "రామాయణం" లోని సువర్ణఘట్టములతో కూడిన గొప్ప ఉపాఖ్యానం...

ఎమ్. ఏ. వి. పిక్చర్స్‌వారి

సంపూర్ణ రామాయణం

(తెలుగు)

తారాగణం:
పద్మిని, ఎన్. టి. రామారావు, శివాజిగణేశన్, జి. వరలక్ష్మి, ఎమ్. ఎన్. రాజమ్, నాగయ్య, సంధ్య, కన్నాంబ

దర్శకత్వం: కె. సోము
నిర్మాత: ఎం. ఏ. వేణు

— తర్వాత చిత్రం —

దీపక్ హైదరాబాద్ (Trupix)
రాజేశ్వర్ సికిందరాబాద్

— చమ్రియా రిలీజ్ —

ఈ నెల 25 వ తేదీన ప్రారంభం

నేషనల్ హాకీ చాంపియన్‌షిప్ పోటీలు

రైల్వే స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డువారి అధ్వర్యాన

చౌక రేట్లపై సీజన్ టిక్కట్లు

కుర్చీ: 15 రూపాయలు, గ్యాలరీ: 4 రూపాయలు మాత్రమే

నెమీ ఫైనల్స్, ఫైనల్స్ కలుపుకొని మొత్తం 23 మ్యాచ్‌లను చూడటానికి అపూర్వ అవకాశం. సీజన్ టిక్కట్లు కొనేవారు గ్యాలరీ విషయంలో ఒక్కొక్క మ్యాచ్‌కి రెండణాలకంటె తక్కువ, కుర్చీల విషయంలో ఒక్కొక్క మ్యాచ్‌కి 50 నయాపైసలు మాత్రమే.

సీజన్ టిక్కెట్ల సంఖ్య పరిమితం కనుక నేడే టిక్కెట్లు కొనండి. ఆలసించిన ఆశాభంగం.

టిక్కెట్లు దొరుకు స్థలములు: ఎగ్జిబిషన్ (రైల్వే స్టాల్), కాచిగూడ స్టేషన్, హైదరాబాద్ సిటీ బుకింగ్ ఆఫీస్, నాంపల్లి స్టేషన్, పసీయాద్ స్పోర్ట్స్-అబిడ్ రోడ్, రిగల్ స్పోర్ట్స్-సికిందరాబాద్, సికిందరాబాద్ స్టేషన్, రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్-ముషీరాబాద్.

(K I P)

10 వ సంయుక్తవారము

తన విడ్డలమధ్య చెలరేగుతున్న పగల పొగలను చల్లార్చాలని, పిల్లల మనసులు విషపూరితం కాకూడదని చిన్నపిల్లలికి మనువుచేసింది పార్వతమ్మ

అన్నపూర్ణా వారి

మాంగల్యబలం

(తెలుగు)

తా॥ సావిత్రి, నాగేశ్వరరావు, రేలంగి, సూర్యకాంతం, కుటుంబరావు.

ప్యాలెస్ హైదరాబాద్ అజంతా సికిందరాబాద్ రామా వరంగల్

ఆటల సమయాలు : 2-30, 6-00,9-30

(Trupix) నవయుగ రిలీజ్